మనసులోమాట

KANCHARLA

నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

రాయలసీమ

కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప

శనివారం 30 మే 2026 పేజీలు : 16

మహానాడులో రాష్ట్రంలో

మొదటి స్థానం లో నెల్లూరు పార్లమెంట్

- రాష్ట్రం లో అగ్రస్థానంలో నిలిచిన మొదటి నెల్లూరు పార్లమెంట్
- వచ్చే ఎన్నికల్లో మహిళలకు చట్ట సభలలో 33 శాతం సీట్లు కేటాయిస్తామని చరిత్రాత్మక తీర్మానం
- ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టిన లోకేష్ కి ఈ తీర్మానాన్ని ఆమోదించిన చంద్రబాబు కి ధన్యవాదాలు
- చేజర్ల వేంకటేశ్వర రెడ్డి

నెల్లూరు జిల్లా బ్యూరో(మనసులో మాట) మే 29:
మహానాడులో 1,76,542 మంది ప్రతినిధుల హాజరుతో రాష్ట్రంలో మొదటి స్థానం లో నెల్లూరు పార్లమెంట్ అగ్రస్థానంలో నిలిచిన మొదటి 10 క్లాస్టర్లు లో ఐదు క్లస్టర్లు నెల్లూరు పార్లమెంట్ హాజరవడం జరిగిందని,వర్చువల్ గా జరిగిన మహానాడు లో నెల్లూరు పార్లమెంట్ ను అగ్ర స్థానంలో నిలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు చేస్తున్నట్లు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవచ్చే ఎన్నికల్లో మహిళలకు చట్ట సభలలో 33 శాతం సీట్లు కేటాయిస్తామని చరిత్రాత్మక తీర్మానం చేయడం అభినందనీయమన్నారు. ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టిన లోకేష్ కి ఈ తీర్మానాన్ని ఆమోదించిన చంద్రబాబు కి ధన్యవాదాలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు దివంగత నందమూరి తారక రామారావు జన్మదిన సందర్భంగా ప్రతి

మిగతా 3లో

2లో

మహానాడు అదో మాయనాడు

- ప్రభుత్వ వ్యతిరేకతతో అట్టర్ ప్లాపైన మహానాడు
- వర్చువల్ పేరుతో కొట్లాది రూపాయల కార్యకర్తల డబ్బు లూటి
- వైసిపి ఎస్.ఈ.సి సభ్యుడు సత్య సాయినాథ్ శర్మ



2లో

సైబర్ నేరాల అడ్డుకట్టకు 'ఏపీ సైబర్ గార్డ్'

ఆంధ్రప్రదేశ్‌లో పెరుగుతున్న సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయడానికి రాష్ట్ర ప్రభుత్వం 'ఏపీ సైబర్ గార్డ్' పేరుతో ప్రత్యేక కార్యాచరణకు శ్రీకారం

వాకాడు రెవెన్యూ కార్యాలయానికి

రేచీకటి కమ్మిందా...?

- సమాచార హక్కు చట్టాన్ని చులకనగా చూస్తున్నారు
- పౌర సమాచార అధికారి తన బాధ్యతను మరిచి బద్ధకంగా వ్యవహరిస్తున్నారు

2లో

7లో

మా కుటుంబమునకు ఆర్థిక సహాయం అందించండి.

- తండ్రి గుండెపోటుతో మృతి.. ఇద్దరు కుమార్తెల చదువు సందిగ్ధం.
- కూలి మగ్గం నేర్చుకుంటూ తల్లి కుటుంబ పోషణ
- దాతలు ఆదుకోవాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి.

మహిళలు చిన్నారుల భద్రతపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

మహిళలపై నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం షీట్లు ఓపెన్ చేస్తాం

మీడియా సమావేశంలో జిల్లా ఎస్.పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ హెచ్చరిక

వాకాడు రెవెన్యూ కార్యాలయానికి రేచీకటి కమ్మిందా...?

నెల్లూరు జిల్లా బ్యూరో /వాకాడు (మనసులో మాట) ఉమ్మడి నెల్లూరు జిల్లా వాకాడు రెవిన్యూ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న పౌర సమాచార అధికారి నిర్ణీత గడువు దాటిన సమాచారం ఇవ్వకపోవడంపై అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి.సమాచారం ఇస్తే అసలు సంగతి బయట పడుతుందని భయపడుతున్నారా.చట్టం సాధారణ పౌరుడు కి ప్రభుత్వ కార్యాలయాల్లో ఏం జరుగుతుందో తెలుసుకోవడం కోసం సమాచార హక్కు చట్టాన్ని ఏర్పాటు చేసింది.ఇలా బాధ్యత రాహిత్యంగా వ్యవహరిస్తున్న వాకాడు రెవెన్యూ కార్యాలయం అధికారుల వల్ల ప్రజలకు చట్టాల మీద, ప్రభుత్వం మీద నమ్మకాన్ని కోల్పోతున్నారు.ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి వాకాడు రెవెన్యూ కార్యాలయంలో జరుగుతున్న అవకతవకల మీద ఆరా తీసి ప్రజలకు న్యాయం చేయాల్సిందిగా కోరుకుంటున్నారు.

తొట్టంబేడు బీడీకాలనీలో కిశోర వికాసం వేసవి శిబిరం

తొట్టంబేడు (శ్రీకాళహస్తి) మే 29 (మనసులో మాట) : తొట్టంబేడు మండలంలోని బీడీకాలనీలో సీడీపీఓ శాంతిదుర్గ ఆధ్వర్యంలో కిశోర వికాసం వేసవి శిబిరం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని విద్యకు దూరమైన మహిళలకు విద్య యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. సీడీపీఓ శాంతి దుర్గ ఇచ్చిన సూచనలు, అవగాహనతో గ్రామ మహిళలు ఇకపై ఉన్నత విద్యలు అభ్యసించే దిశగా కార్యాచరణ చేపడతామని హామీ ఇచ్చారు. సీడీపీఓ శాంతి దుర్గ మాట్లాడుతూ యుక్తవయసు బాలికలు వేసవి ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వేసవి ఎండల్లో బయట తిరుగుతూ సమయాన్ని వృథా చేయకుండా అంగన్వాడీ కార్యకర్తలతో కలిసి చర్చాగోష్ఠులు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. అలాగే బాలికల భద్రత, హక్కులు, అప్రమత్తత, సమతుల్య ఆహారం, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. కిశోర బాలికల సాధికారత అందరి బాధ్యతని పేర్కొంటూ చిన్ననాటి నుంచే బాలికలు ధైర్యంగా, దృఢంగా ఎదగాలని తెలిపారు.ఈ శిబిరంలో వ్యక్తిగత రుతుస్రావ పరిశుభ్రత, లైంగిక వేధింపుల నుండి రక్షణ, బాల్య వివాహాల నివారణ, మానవ అక్రమ రవాణాపై జాగ్రత్తలు, ఆత్మరక్షణ నైపుణ్యాలు, ఉపాధి అవకాశాలు, లింగ వివక్ష వంటి అంశాలపై బాలికలకు వివరించారు.ఈ కార్యక్రమం లో సూపర్వైజర్ మారియమ్మ, అంగన్వాడీ టీచర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలు చిన్నారుల భద్రతపై రిమ్స్ మెడికల్ కాలేజ్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

కడప మే,29:(మనసులో మాట):

మహిళలు, చిన్నారులపై నేరాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్.పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ హెచ్చరించారు. శుక్రవారం రిమ్స్ లో 'ఆపరేషన్ దండయాన్' లో భాగంగా మెడికల్ కాలేజ్ సెమినార్ హాలులో రిమ్స్ మెడికల్ కాలేజ్ వైద్య విద్యార్థులకు, దంత వైద్య,నర్సింగ్ విద్యార్థులకు మహిళా భద్రతపై , చట్టాలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాష్ట్ర డి.జి.పి ఉత్తర్వుల మేరకు పోలీస్ శాఖ మహిళా భద్రతను అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఇందులో భాగంగా మహిళా భద్రత పై రిమ్స్ మెడికల్ కాలేజ్ లో విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. కాలేజ్ విద్యార్థులు, మహిళలు ఇందులో పాల్గొన్నారని, రిమ్స్ ప్రిన్సిపాల్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, సైకాలజిస్ట్ పాల్గొనడం జరిగిందన్నారు. ఒక సంపూర్ణమైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిం౮న్నారు. మహిళల సంరక్షణ కోసం ఉన్న చట్టాలు, పోలీస్ శాఖ చేపట్టిన చర్యలు వివరించడం జరిగిందన్నారు.95 శాతం మహిళలు, చిన్నారుల అదృశ్యం కేసులను జిల్లా పోలీస్ శాఖ ఛేదించడం జరిగిందని జిల్లా ఎస్.పి వివరించారు. మహిళలపై నేరాలకు పాల్పడిన కేసులలో గత రెండేళ్లలో 44 కేసుల్లో న్యాయస్థానాల్లో శిక్షలు ఖరారు చేశాయని, వీటిలో 16 మందికి జీవిత ఖైదు, ఒకరికి 20 సంవత్సరాల శిక్ష, 10 మందికి 7, 5, 3 సంవత్సరాల చొప్పున జైలుశిక్షతో పాటు జరిమానా కూడా విధించడం జరిగిందన్నారు.రౌడీ షీట్ ల తరహాలో లైంగిక నేరాలకు పాల్పడ్డ 200 మంది పై సెక్సువల్ అఫెండర్ షీట్ లను తెరవడం జరిగిందన్నారు. ఒక్కసారి సెక్సువల్ అఫెండర్ షీట్ తెరిస్తే అతనిపై నిరంతరం పోలీస్ నిఘా ఉంటుందని తెలిపారు. పోక్సో, రేప్ కేసుల్లో, వేధింపుల కేసుల్లో ఉన్న వారిపై కూడా షీట్ ఓపెన్ చేయడం జరుగుతుందన్నారు. షీట్ ఒక్కసారి ఓపెన్ చేస్తే జియో ట్యాగింగ్ చేయడం జరుగుతుందని, వారి ప్రతి కదలికపై నిఘా ఉంటుందని తెలిపారు.ఎక్కడ ఉంటున్నారు, ఎక్కడెక్కడికి వెళుతున్నారు, డబ్బు ఎక్కడి నుండి వస్తోంది, ఎవరితో మాట్లాడుతున్నారు, అనే విషయాలపై లోతుగా నిఘా ఉంచడం జరుగుతుందని ఎస్.పీ వివరించారు. మహిళలపై నేరాలను రాష్ట్ర ముఖ్యమంత్రి పోలీస్ శాఖ చాలా సీరియస్ గా పరిగణిస్తుందని, మహిళలు ఏదైనా సమస్య ఉంటే శక్తి యాప్, డయల్ 112, పోలీస్ అధికారులను సంప్రదిస్తే తక్షణమే స్పందించి కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్.పీ హెచ్చరించారు.

మహానాడు అదో మాయనాడు

కడప బ్యూరో మే,29 (మనసులో మాట): మహానాడు పేరుతో తెలుగుదేశం పార్టీ 27, 28 తేదీలలోనిర్వహించిన మహానాడు ఒక మాయనాడు అని వైసిపి ఎస్.ఈ.సి సభ్యుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ అన్నారు.కడప పట్టణం లో శుక్రవారం పాత్రికేయుల సమావేశం ఏర్పాటుచేసి ఆయన విలేఖరులతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా మహానాడు జరిగిన తీరును గమనిస్తే ఒకప్పుడు తెలుగుదేశం కార్యకర్తలకు ఎంతో ఘనమైన మహానాడు తూతూ మంత్రంగా నిర్వహించి కార్యకర్తల భాగస్వామ్యం కరువై ప్రభుత్వ ప్రజా వ్యతిరేకతతో అట్టర్ ప్లాప్ అయిందన్నారు .

దశా దిశా లక్ష్యం నిర్దేశం లేని ప్రస్తుతం నిర్వహించిన మహానాడుతో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టను ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు కార్యనిర్వాహక అధ్యక్షుడు సంయుక్తంగా కలిసి దిగజార్చారన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఉన్న పరిస్థితుల దృష్ట్యా పోదువు నినాదంతో వర్చువల్ మహానాడు నిర్వహించి కార్యకర్తల పొదుపు మొత్తాన్ని లూటీ చేశారని ఆయన విమర్శించారు.నెల్లూరులో నిర్వహించ తలపెట్టిన మహానాడు రద్దుచేసి పొదుపు పేరుతో వర్చువల్ మహానాడు క్లస్టర్ల వారిగా నిర్వహించి కార్యకర్తలు పొదుపు చేసుకున్న మొత్తాన్ని నీళ్లలాగా ఖర్చు చేపించారన్నారు. ప్రత్యక్షంగా నిర్వహించే మహానాడు ఖర్చుల కంటే అధిక ఖర్చులు అయ్యే విధంగా ఈ వర్చువల్ మహానాడు ను తెలుగుదేశం పార్టీ అగ్ర నాయకుల నిర్వహించారంటే భారత ప్రధానమంత్రి మోడీ పొదుపు మంత్రాన్ని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు కార్యనిర్వాహక జాతీయ అధ్యక్షుడు ఏ మాత్రం చిత్తశుద్ధితో నిర్వహిస్తున్నారొ ప్రజలు తెలుసుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1875 క్లస్టర్లలో మహానాడు నిర్వహించిన తెలుగుదేశం పార్టీ ఒక్కో క్లస్టర్ కు మూడు నుంచి నాలుగు లక్షల రూపాయలు చొప్పున దాదాపు 60 కోట్ల రూపాయల కార్యకర్తల డబ్బును ఖర్చు పెట్టించారన్నారు.

దీనికి తోడు మహానాడుకు పది రోజుల ముందు నుంచి మంత్రులు ,శాసనసభ్యులు శాసన మండలి సభ్యులు నాయకులు పరిశీలకులు వారి పర్యటన లకు మరి ఎంత ఖర్చు పెట్టి ఉంటారో వారికే తెలియాలన్నారు. ఈ రకంగా చూస్తే దాదాపు వంద కోట్లకు పైగానే మహానాడు ఖర్చు అయ్యుంటు ందన్నారు ప్రత్యక్షంగా మహానాడు నిర్వహించినా కూడా ఇందులో సగం కూడా ఖర్చు అయ్యేది కాదన్నారు.సంపద సృష్టి పేరుతో కార్యకర్తలు సంపదను కూడా చంద్రబాబు నాయుడు కొల్లగొట్టడం చూస్తుంటే ఆ పార్టీ కార్యకర్తలే చీదరించుకునే పరిస్థితి ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు.చంద్రబాబు నాయుడు లోకేష్ రాష్ట్రవ్యాప్తంగా తమ ప్రసంగాలు వీడియో లూ పెద్ద పెద్దగా కనిపించాలని ఆ పార్టీ కార్యకర్తలు చేత ప్రతి క్లస్టర్లో ఎల్ఈడీ స్క్రీన్ లను ఏర్పాటు చేపించుకోవడం గమనిస్తే తండ్రి కొడుకుల ప్రచారం ఆర్భాటం తప్ప పార్టీ కార్యకర్తల శ్రేయస్సును వాళ్ళు గమనించలేదన్న విషయం అర్థమవుతోందన్నారు. రాష్ట్ర అభివృద్ధి ఏమీ పట్టించుకోకుండా మాజీ ముఖ్యమంత్రి జగన్ నామ జపంతో వైసిపి నాయకుల పై ఆరోపణలతో మహానాడును తెలుగుదేశం కార్యకర్తలు మహానాడుతో డీలపడడం వైసీపీ శ్రేణులకు ఈ రాష్ట్రంలో ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు. మహానాడు మొత్తం తెలుగుదేశం నాయకుల పేర్లు ఎక్కడ ఎత్తని చంద్రబాబు నాయుడు లోకేష్ , జగన్ నామస్మరణం మాత్రం వందల సార్లు చేయడం చూస్తుంటే కూటమి ప్రభుత్వం ఆత్మరక్షణలో పడిందన్న విషయం రాష్ట్రవ్యాప్తంగా సామాన్య ప్రజలకు సైతం అర్థమైందన్నారు.దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలని గతంలో జరిగిన మహానాడులో సైతం తీర్మానం చేసి అనంతరం ఆ తీర్మానాన్ని నిర్లక్ష్యం చేసి వదిలేసిన విషయాన్ని పార్టీ కార్యకర్తలు ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. తెలుగుదేశం పార్టీని వెన్నుపోటుతో స్వాధీనం చేసుకున్న చంద్రబాబు నాయుడు దాదాపు 31,సంవత్సరాలు గడుస్తున్నా ఎన్టీఆర్ పేరు లేకుండా పార్టీపై నేటికీ కూడా పట్టు సాధించలేక పోతున్నారని ఆయన దుయ్యబట్టారు.

పాత బస్టాండ్ ప్రాంతంలో "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమం

శ్రీకాళహస్తి మే 29 (మనసులో మాట) : పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా ఉంచే లక్ష్యంతో చేపట్టిన "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమం పాత బస్టాండ్ ప్రాంతంలో కాలువలు శుభ్రపరిచే పనులను మున్సిపల్ కమిషనర్ భవాని ప్రసాద్ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది విస్తృతంగా నిర్వహించారు.పాత బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో మురుగు కాలువల్లో పేరుకుపోయిన చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు, మట్టి మరియు మురుగును ప్రత్యేక యంత్రాలు, శానిటరీ సిబ్బంది సహాయంతో తొలగించారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో నీటి నిల్వలు ఏర్పడి దోమల వ్యాప్తి, దుర్వాసనలు, అంటువ్యాధులు రాకుండా ముందస్తు చర్యలలో భాగంగా ఈ శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టినట్లు కమిషనర్ భవాని ప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజలు చెత్తను కాలువల్లో వేయకుండా డస్ట్‌బిన్‌లలో వేయాలని సూచించారు. మురుగు కాలువలు మూసుకుపోవడం వల్ల వర్షపు నీరు సరిగా వెళ్లక ప్రజలకు ఇబ్బందులు కలుగుతు న్నాయని, అందువల్ల కాలువలను ఎప్పటికప్పుడు శు

భ్రపరచడం జరుగుతోందన్నారు.'ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమం ద్వారా పట్టణంలోని ప్రధాన రహదారులు, కాలనీలు, డ్రెయిన్‌లు, దశల వారీగా శుభ్రపరుస్తున్నట్లు వెల్లడించారు. పరిశుభ్రమైన వాతావరణం కోసం ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, సానిటరీ ఇన్స్పెక్టర్లు, మేస్త్రీలు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

మహానాడులో రాష్ట్రంలో మొదటి స్థానం లో నెల్లూరు పార్లమెంట్

సంవత్సరం మే నెల 27, 28 ,29 తేదీల్లో మహానాడు నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సంవత్సరం మహానాడును నెల్లూరు లో నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ నిర్ణయించడం, దానికి తగ్గట్టుగా ఏర్పాట్లు చేస్తున్న తరుణంలో, అంతర్జాతీయ పరిణామాల నేపద్యంలో ఇంధన పొదుపు పాటించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపు నివ్వడం దానికి అనుగుణంగా నెల్లూరు లో జరగవలసిన మహానాడు ను రద్దు చేసి హైబ్రిడ్ విధానంలో తెలుగుదేశం పార్టీ మహానాడును నిర్వహించింది. హైబ్రిడ్ విధానంలో వర్చువల్ గా జరిగిన మహానాడు లో 17 లక్షల మంది ప్రతినిధులు పాల్గొని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కొత్త చరిత్ర సృష్టించారు. ఈ మహానాడు లో రెండు రోజులలో నెల్లూరు పార్లమెంట్ నుండి 1,76,542 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రతినిధుల హాజరులో రాష్ట్రం లోనే నెల్లూరు పార్లమెంట్ మొదటి స్థానం లో నిలిచింది. అదేవిధంగా రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచిన మొట్ట మొదటి 10 క్లస్టర్లు లో 5 క్లస్టర్లు నెల్లూరు పార్లమెంట్ నుండే ఉన్నాయి. నెల్లూరులో జరగవలసిన మహానాడు రద్దు ఆయనా వర్చువల్ గా జరిగిన మహానాడు లో నెల్లూరు పార్లమెంట్ ను మొట్ట మొదటి స్థానంలో నిలవడం సంతోషదాయకం.నెల్లూరు పార్లమెంట్ ను అగ్ర స్థానంలో నిలిపిన శాసనసభ్యులకు, పార్లమెంట్ సభ్యులకు, మంత్రులు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి కు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అందరికీ నెల్లూరు పార్లమెంట్ తరుపున ధన్యవాదాలు తెలియచేస్తున్నామన్నారు.

మహానాడులో రాష్టానికి చెందిన అనేక అంశాలను చర్చించి తీర్మానాలు చేయడం జరిగింది. పార్లమెంట్ లో చట్టం అయినా, కాకపోయినా చట్టసభల లో మహిళకు తెలుగుదేశం పార్టీ 33 శాతం సీట్లు కేటాయిస్తామని నారా లోకేష్ తీర్మానాన్ని ప్రవేశపెట్టగా, నారా చంద్రబాబు నాయుడు ఆ తీర్మానాన్ని అనుమతించి ఆమోదించారు. ఇది ఒక చరిత్రాత్మక తీర్మానం అని అన్నారు. దేశంలోనే మొట్ట మొదటి సారిగా మహిళలకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్ల ను దివంగత నందమూరి తారక రామారావు కల్పించారు. నేడు చట్ట సభలలో 33 శాతం సీట్లు కేటాయిస్తామని నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ప్రకటించి దేశానికే ఆదర్శంగా నిలిచారు. అంచనాలకు మించి మహానాడు ను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ఎగువ కొణతనేరి గ్రామంలో గడ్డివామి దగ్ధం

రైతుకు లక్షన్నర రూపాయల నష్టం

తొట్టంబేడు (శ్రీకాళహస్తి) మే 29 (మనసులో మాట) :
తొట్టంబేడు మండలం ఎగువ కొణతనేరి గ్రామంలో ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో గడ్డివామి పూర్తిగా దగ్ధమైంది. స్థానికుల సమాచారం మేరకు గ్రామానికి చెందిన వై. సతీష్ నాయుడు కు చెందిన గడ్డివామికి నిప్పురవ్వలు పడటంతో మంటలు చెలరేగి భారీగా అగ్ని వ్యాపించింది.మంటలు వేగంగా వ్యాపించడంతో గడ్డివామి పూర్తిగా కాలిపోయింది. సమాచారం అందుకున్న శ్రీకాళహస్తి అగ్నిమాపక శాఖ సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకు వచ్చేందుకు ప్రయత్నించారు. ఈ ప్రమాదం లో రైతు సతీష్ నాయుడుకు సుమారు రూ.1.50 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు బాధితుడు వాపోతున్నారు. ఘటనపై గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రభుత్వ అధికారులు రైతును ఆదుకోవాలని కోరుతున్నారు.

వర్కింగ్ సీనియారిటీ ఆధారంగానే నివేశన స్థలాలు మంజూరు చేయాలి: ఎస్సీ, ఎస్టీ జర్నలిస్ట్ ఫోరం



రైల్వే కోడూరు మే,29
(మనసులో మాట): నియోజకవర్గంలో సుదీర్ఘకాలంగా క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల సీనియారిటీని ప్రామాణికంగా తీసుకుని ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, అర్హులైన ప్రతి విలేకరికీ న్యాయం జరిగేలా చూడాలని ఎస్సీ, ఎస్టీ జర్నలిస్ట్ ఫోరం నియోజకవర్గ అధ్యక్షుడు హరి గొంజిపల్లి డిమాండ్ చేశారు. రైల్వే కోడూరులో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమం అనంతరం, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, కుడా చైర్మన్ రూపానంద రెడ్డిని ఫోరం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన విలేకరులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.
?ప్రభుత్వం మంజూరు చేసే ఇంటి స్థలాల విషయంలో ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. నియోజకవర్గ పరిధిలో ఒకే మీడియా సంస్థలో నలుగురైదుగురు జర్నలిస్టులు రాత్రింబవళ్లు శ్రమిస్తున్నప్పటికీ, సాంకేతిక కారణాల వల్ల ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒకరిద్దరికే అక్రిడిటేషన్ కార్డులు అందుతున్నాయని గుర్తుచేశారు. మిగిలిన వారికి కేవలం ఆయా పత్రికా యాజమాన్యాల గుర్తింపు కార్డులు మాత్రమే,ఉంటున్నాయని అయితే కేవలం కార్డులను బట్టి కాకుండా వారు అందిస్తున్న క్షేత్రస్థాయి సేవలను గుర్తించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.కేవలం అక్రిడిటేషన్ కార్డులను మాత్రమే ప్రామాణికంగా తీసుకుంటే, దశాబ్దాలుగా పత్రికా రంగంలోనే నమ్ముకుని పనిచేస్తున్న ఎంతోమంది సీనియర్ వర్కింగ్ జర్నలిస్టులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.
యాజమాన్య గుర్తింపు కార్డులు కలిగిన వారు కూడా నిరంతరం ప్రజల పక్షాన నిలిచే జర్నలిస్టులేననే విషయాన్ని గమనించాలని, ఎలాంటి పక్షపాతం లేకుండా ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు దక్కేలా చొరవ చూపాలని రూపానంద రెడ్డిని కోరారు.?దీనిపై రూపానంద రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, క్షేత్రస్థాయిలో వార్తా సేకరణలో కీలక పాత్ర పోషిస్తున్న విలేకరుల శ్రమ వృథా పోనివ్వమని హామీ ఇచ్చారు.ఈ విషయాన్ని వెంటనే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని, ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టులలో అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూస్తామని స్పష్టం చేశారు.ఎలాంటి భేదాభిప్రాయాలకు తావులేకుండా స్థానికంగా పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఆయా ప్రాంతాల్లోనే హౌస్ సైట్లు కేటాయించేందుకు నియోజకవర్గ పరిధిలో ప్రత్యేక కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.ఈకార్యక్రమంలో,జర్నలిస్టులు వెంకటేశ్వర్లు,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ ఆస్పత్రుల దోపిడి నీ అరికట్టాలి

- అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలి
- డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని

బద్వేలు మే,29
(మనసులో మాట): బద్వేలు పట్టణంలోని అలాగే పోరుమామిళ్ల పట్టణంలో ఉన్నటువంటి ప్రైవేట్ ఆసుపత్రిల లో జరుగుతున్న దోపిడీని అరికట్టడంలో జిల్లా వైద్యశాఖ అధికారులు విఫలమయ్యారని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని ఆవేదన వ్యక్తం చేశారు శుక్రవారం బద్వేలు పట్టణంలోని డివైఎఫ్ఐ బద్వేలు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.కె.మస్తాన్ షరీఫ్ ఎస్.కే.ఆదిల్ లతో కలిసి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ... బద్వేలు మరియు పోరుమామిళ్ల పట్టణంలో ఉన్న ప్రైవేటు ఆసుపత్రులు అధిక ఓపి ఫీజులు వసూలు చేస్తున్నాయని అలాగే రకరకాల పరీక్షల పేరుతో టెస్టులు నిర్వహించి బయట ఓపి పేషెంట్ కు డాక్టర్ చూస్తే ఒక ఫీజు ఐసీయూలో ఒకరోజు అయినా డాక్టర్ ఫీజు 2000 రూపాయలు చెకప్ కు వసూలు చేస్తున్నారు అన్నారు అదేవిధంగా కనీసం పేషెంట్ హాస్పిటల్ బిల్లు హాస్పిటల్ పేరుతో కాకుండా తెల్ల పేపర్ మీద రాసిస్తున్నారని వారన్నారు ఒకరోజు హాస్పిటల్ లో ఉంటే దాదాపు 30 వేల రూపాయలు వరకు చాట్ చేస్తున్నారని అన్నారు అంతేకాకుండా హాస్పిటల్లో ఫార్మసిస్టులు కూడా ఉండరని అనుభవం లేని వారితో మందులు ఇప్పిస్తున్నారని అలాగే హాస్పిటల్ లో చాలామంది నర్ సింగ బీఫార్మసీ చదివిన వారితో కాకుండా తక్కువ జీతం ఇస్తూ టెన్త్ పాస్ ఇంటర్ ఫెయిల్ అయిన వారిని నియమించు కుంటున్నారని వారు అన్నారు హాస్పిటల్ లో ఎక్కడ గాని పార్కింగ్ సౌకర్యం లేకపోవడంతో వచ్చినటువంటి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు.డాక్టర్ లేని సమయంలో అక్కడ పని చేస్తున్నటువంటి సిబ్బంది వైద్యం చేస్తున్నారని వారు తెలిపారు పేద ప్రజలు వైద్యం కోసం వచ్చి ఆరోగ్యాలు బాగు చేసుకోవాలని వస్తే వారు వేసే బిల్లలకు వేలకు వేలు రూపాయలతో బెంబేలుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఈ ఆస్పత్రుల పైన గతంలో జిల్లా వైద్య శాఖ అధికారులకు తెలియజేసినప్పటికీ వారి పైన ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అర్థం కావడం లేదని వారు అన్నారు వైద్య శాఖ అధికారులు తనిఖీలు చేయకుండా నిర్లక్ష్యం వహించడం వల్లే ప్రైవేట్ ఆస్పత్రులు ఇష్టాసారంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.బద్వేలు పోరుమామిళ్లపట్టణంలో పట్టణంలో ప్రైవేట్ ఆస్పత్రిలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయని అన్నారు సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని వారు కోరారు అలాగే ఈ రెండు ప్రాంతాలలో ఫార్మసిస్టులో లేకపోవడంతో పదో తరగతి ఇంటర్మీడియట్ చదువుకున్నటువంటి వారిని తక్కువ జీతం ఇచ్చి హాస్పిటల్లో పని చేయించుకుంటున్నారని వారు అన్నారు డాక్టర్లు ఆసుపత్రిలో మెడికల్ షాపులు పెట్టి ఇటువంటి పర్మిషన్ లేకుండా ఫార్మసిస్టులు లేకుండా హాస్పిటల్ బిల్లులు ఇవ్వకుండా వైట్ పేపర్ మీద బిల్లులుస్తూ వేలకు వేల రూపాయలు కాజేస్తున్న జిల్లా వైద్య శాఖ అధికారులకు కనిపించడం లేదని వారు అన్నారు ఇంత జరుగుతున్నా వారిపైన చర్యలు తీసుకోకపోవడం వెనక ఉన్న ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు ఇలాగే కొనసాగితే డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

మనసులోమాట KANCHARLA

ఫ్యాక్షన్‌ను రూపుమాపి నవరత్నాలతో సంక్షేమ పాలన అందించిన నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి

రైల్వేకోడూరు మే 29 మనసులో మాట ప్రతినిధి:
~~రాష్ట్రంలో ఒకప్పుడు కోరలు చాచిన ఫ్యాక్షనిజాన్ని~~ పూర్తిగా రూపుమాపి, కులం, మతం, ప్రాంతం అనే బేధాలు చూడకుండా నవరత్నాల ద్వారా అర్హులైన యావత్ ప్రజానీకానికి సంక్షేమ ఫలాలను అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని రాజంపేట శాసనసభ్యులు అకేపాటి అమరనాథ్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు కొనియాడారు. కేవలం పేపర్ల మీద, ప్రచారాలకే పరిమితమైన కూటమి ప్రభుత్వ 'సూపర్ సిక్స్' పథకాల అభివృద్ధి ఎక్కడా ప్రజల్లో కనిపించడం లేదని, క్షేత్రస్థాయిలో ప్రజలు మోసపోయామని గ్రహిస్తున్నారని వారు విమర్శించారు.

?మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం రైల్వేకోడూరు పట్టణంలోని రాజ్ కన్వెన్షన్ హాల్ నందు వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ స్థాయి బూత్ లెవెల్ ఏజెంట్ల డిఎల్ఏల సమావేశం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి రాజంపేట ఎమ్మెల్యే అకేపాటి అమరనాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, త్వరలో నిర్వహించబోయే ఎస్ఐఆర్ (పాత ఓట్ల తొలగింపు, నూతన ఓట్ల చేరికలు) ప్రక్రియపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ లెవెల్ ఏజెంట్లంతా అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్క ఓటును క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన వారి ఓట్లు తొలగించకుండా మరియు అక్రమ ఓట్లను అరికట్టేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా సరిచేసుకోవాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియకు ఏజెంట్లు అంకితభావంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.

?ఈ నియోజకవర్గస్థాయి విస్తృత పరిధి సమావేశంలో ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి, కడప పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు కొండూరు అజయ్ రెడ్డి, రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు సురేష్ బాబు, జిల్లా పరిశీలకులు నర్సింహారెడ్డి, నియోజకవర్గ అబ్సర్వర్ సహదేవ రెడ్డి, సీనియర్ నాయకులు పంజం వేణుగోపాల్ రెడ్డి, ఓబులవారిపల్లి మండల కన్వీనర్ సాయికిషోర్ రెడ్డి, చిట్వేల్ మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి, పుల్లంపేట మండల కన్వీనర్ ముస్తాక్, జడ్పీటీసీ రత్నమ్మ, రాయలసీమ జోన్

బూత్ కమిటీ అధ్యక్షుడు తల్లెం భరత్ కుమార్ రెడ్డి, నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షుడు తిప్పన నాగభూషణం పాల్గొన్నారు.

?అదేవిధంగా వైఎస్సార్‌సీపీ అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు దుర్గా నాగేంద్ర, మాదినేని వెంకట్ రెడ్డి, విజయ్

కుమార్ రెడ్డి, వెంగల్ రెడ్డి, మడగలం శ్రీను, లింగం లక్ష్మీకర్, పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మండల నాగేంద్ర, సుదర్శన్ రెడ్డి, సతీష్ రెడ్డిలతో పాటు నియోజకవర్గ పరిధిలోని వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, బూత్ కన్వీనర్లు మరియు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా వెటరన్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించండి

కడపలో రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్. ఆలపాటి సురేష్ కుమార్ కు వెటరన్ జర్నలిస్టులు వినతి

కడప ,మనసు లో మాట, మే,29,
ఇతర రాష్ట్రాల్లో వెటరన్(రిటైర్ జర్నలిస్టులకు) కల్పిస్తున్న పెన్షన్ సౌకర్యం రాష్ట్రంలో ఉన్న వెటరన్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ప్రస్తుత అకాడమీ చైర్మన్ . ఆలపాటి సురేష్ కుమార్ కు కడప వెటరన్ జర్నలిస్టులో ఈశ్వరయ్య. వై గంగులు. గుర్రప్ప శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. ఈనెల 30 31 కడప జిల్లా పరిషత్ లో జరుగుతున్న గ్రామీణ విలేకరుల శిక్షణ తరగతులకు హాజరైందుకు కడపకు చేరుకున్నారు. కడప ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో చైర్మన్ ను కలిశారు. వెటర్న్ జర్నలిస్టులో ఎదుర్కొంటున్న సమస్యలను వారికి వివరించారు. దేశ వ్యాప్తంగా 18 రాష్ట్రాల పైగా వెటర్నన్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పిస్తున్నారని మన రాష్ట్రంలో కూడా అర్హులైన వారందరికీ టెన్షన్ సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయనకు సూచించారు. ఈ విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లివెటరన్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి మార్గం చూపాలని కోరారు. ఈ విషయంపై స్పందించిన ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ మాట్లాడుతూ ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో చర్చించడం జరుగుతుందని వారికి హామీ ఇచ్చారు. చైర్మన్ కలిసిన వారిలో ఈశ్వరయ్య గంగులు గుర్రప్ప పలువురు ఉన్నారు.

పలమనేరు వాసి కె.వి. మహేష్ కు ఏఎస్పీగా పదోన్నతి

పలమనేరు మే 29 (మనసులో మాట) :హిందూపురం డీఎస్పీ గా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నపలమనేరుకు చెందిన కె.వి. మహేష్ (2016 గ్రూప్ వన్ బ్యాచ్) అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ గా పదోన్నతి పొందారు. ఇదివరకు కర్నూలు,నరసరావుపేట,గుంటూరులో డీఎస్పీగా పనిచేశారు.
ఇప్పుడుఅదనపుసూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ గా పదోన్నతిపై హిందూపురంలోనే నియమించబడ్డారు. విధి నిర్వహణలో భాగంగా జిల్లా,
రాష్ట్ర స్థాయిలో పలుమార్లు ఉత్తమ సేవా ప్రశంసా పత్రాలను పొందారు. అనేక జటిలమైన కేసులను ఛేదించి, ఉన్నత అధికారుల ప్రశంసలు పొందారు.
పోటీ పరీక్షలలో విజయం సాధించే దిశగా విద్యార్థులకు ప్రత్యేక కౌన్సెలింగ్ క్లాసులు నిర్వహిస్తూ అనేక ప్రాంతాలలో విద్యార్థుల అభిమానాన్ని ఆయన చూరగొన్నారు. వీరి తల్లి ఎం.విద్యారమ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఎంపీడీవోగా నెల్లూరు జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ గా పనిచేశారు. పదోన్నతి పై ప్రస్తుతం పంచాయతీ రాజ్ ఎక్జెన్షన్

ట్రైనింగ్ సెంటర్ శ్రీకాళహస్తిలో ప్రిన్సిపాల్ గా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా పలమనేరుకు చెందిన పలువురు అధికారులు, సేవా సంఘాల నాయకులు, స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకులు, పలమనేరు రచయితల సంఘం, సాహిత్య సాంస్కృతిక సమితి, ప్రింట్ మీడియా సభ్యులు,పలమనేరు ప్రకృతి, ఎమ్మెస్సార్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ కార్యనిర్వాహకులు మహేష్ కు అభినందనలు తెలిపారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

- అరికట్టడం అందరి బాధ్యత
- పాపనపల్లిలో కిషోర్ బాలికలకు అవగాహన కార్యక్రమం

శ్రీకాళహస్తి, మే 29 (మనసులో మాట) :
శ్రీకాళహస్తి మండలం పాపనపల్లి గ్రామంలో కిషోర్ బాలికలకు బాల్య వివాహాల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీకాళహస్తి స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారిణి శాంతి దుర్గ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో శాఖ గ్రేడ్-1 సూపర్వైజర్లు ప్రియాంక, హరిత పాల్గొని బాలికలకు అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, వాటిని అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామాల్లో 18 సంవత్సరాలు నిండకముందే బాలికలకు వివాహాలు జరిపించడం చట్ట విరుద్ధమని, ఇందుకు సహకరించే వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. కిషోర బాలికలు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరాలని, బాల్య వివాహాల వల్ల శారీరక, మానసిక సమస్యలు ఎదురవుతాయని వివరించారు. బాలికలు పౌష్టికాహారం తీసుకుని రక్తహీనతకు గురికాకుండా ఆరోగ్యంగా జీవించాలని సూచించారు. ప్రగతి సంస్థ కన్వీనర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నిరక్షరాస్యత, పేదరికం, మేనరికం, బంధువుల ఒత్తిళ్ల కారణంగా కొందరు బాలికలకు 18 సంవత్సరాలు పూర్తికాకముందే వివాహాలు జరుపుతున్నారని, ఇది సమాజానికి హానికరమని అన్నారు. అనంతరం కిషోర్ బాలికలతో కలిసి "బాల్య వివాహాలు వద్దు -- చదువే ముద్దు" అనే నినాదాలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కిషోర్ బాలికలు, తల్లిదండ్రులు, ప్రగతి సంస్థ కో-కన్వీనర్ రామచంద్ర, అంగన్వాడీ టీచర్ మాధవి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.ం

11వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ లో జక్కా వెంకన్న 8 వర్ధంతి

నెల్లూరు జిల్లా బ్యూరో (మనసులో మాట) మే 29: జక్కావెంకన్న 8వ వర్ధంతి సందర్భంగా 11వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ సిపిఎం ఆఫీసులో అయినా చిత్రాటానికి పూల మాలల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్,నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ వెంకన్న పోరాటాలు స్మృతులు తలచుకుంటూ సారా వ్యతిరేక ఉద్యమ సమయంలో ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో 48 గంటల ధర్నా జరిగింది.వర్షం వస్తున్నా తడుస్తూనే ఆందోళనలో పాల్గొన్నారు.అక్కడే వంటా-వార్పు కార్యక్రమం నిర్వహించారు. పోరాటాలలో ఆయన చూపే తెగువ కార్యకర్తలు,ప్రజలలో ధైర్యం,ఆత్మవిశ్వాసం నింపేది.
ఆయన లేని లోటు జిల్లా మార్క్సిస్టు ఉద్యమానికి తీర్చలేనిది అన్నారు.అనంతరం మజ్జిగ చలివేంద్ర, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ గోతం.అరుణ బాలకృష్ణ,సిపిఎం నాయకులు జి.నాగేశ్వరావు,మస్తాన్ బి,అన్నపూర్ణమ్మ, పి.సూర్యనారాయణ మూలం.ప్రసాద్ ,ఆవుల.పెంచలయ్య గోతం. మురళి,పసుపులేటి. మల్లికార్జున్,కర్తం .బాబు,కత్తి.చిన్న,కె.సుబ్బారావు,టీ.నారాయణ ,శివకుమారి,రామిశెట్టి.శ్రీనివాసులు,బట్టేపాటి.వెంకటేశ్వర్లు,పి.శ్రీనివాసులు,సుధాకర్ ఆటో గోపాల్,వెంకయ్య ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఐ డాన్స్ అండ్ ఫిట్‌నెస్ స్టూడియో సేవలు అభినందనీయం

నంది మండలం భానుశ్రీ,మాజీ నగర మేయర్

నెల్లూరు జిల్లా బ్యూరో (మనసులో మాట) మే 29: తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పుట్టనరోజు సందర్భంగా శుక్రవారం వేదాయపాలెం వెంకటరెడ్డి నగర్ లోని ఐ డాన్స్ అండ్ ఫిట్‌నెస్ స్టూడియో ప్రాంగణంలో ఐ డాన్స్ అండ్ ఫిట్‌నెస్ స్టూడియో ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించబడింది. రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ స్వచ్ఛందంగా రక్తదానం చేసి, ఐ డాన్స్ అండ్ ఫిట్‌నెస్ స్టూడియో వారి సేవలు అమూల్యమైనవని అన్నారు. కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి జయంతి సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం తనకు చాలా ఆనందంగా ఉందని ఆమె అన్నారు. ఒకరి రక్తదానంతో ముగ్గురు ప్రాణాలను కాపాడగలదని ఆమె చెప్పారు. రక్తం మార్కెట్లో లభించే సరుకుకాదని. లక్షల రూపాయలు ఖర్చుపెట్టినా రక్తాన్ని ఉత్పత్తి చేయలేరని, అందువల్ల యువతీ, యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఐ డాన్స్ అండ్ ఫిట్నెస్ స్టూడియో స్థాపించి ఏడాది పూర్తయిన సందర్భంగా, మరియు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా ఈరోజు రక్తదానం ఏర్పాటు చేయడం జరిగిందని స్టూడియో మేనేజర్లు బొంపెం రమేష్, అచ్చి వినోద్ లు తెలిపారు. రాబోయే రోజుల్లో మా సంస్థ ఆధ్వర్యంలో మరిన్ని రక్తదాన శిబిరాలు, వైద్య శిబిరాలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమములో జిల్లా పీఎంపీ నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, కె.రామరాఘవయ్య, బి.సురేష్, బి.ప్రశాంతి, అంకమ్మ తల్లి ఆటో ఫైనాన్స్ అధినేత కుంచెం కోటి, శ్రీహరి, బాలరాజు, కిరిటి, గోకుల్, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

బిజెపిలోకి ముదిగుబ్బ యువత చేరిక!!

ముదిగుబ్బ మే 29 :(మనసులో మాట) మండల కేంద్రం లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో, రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖ మంత్రి వై. సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు, పుట్టపర్తి జిల్లా బీజేపీ అధ్యక్షులు జి.ఎం. శేఖర్ మార్గదర్శకత్వంలో, ముదిగుబ్బ మండల ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ ఆధ్వర్యంలో పలువురు యువకులు భారతీయ జనతా పార్టీ లో చేరారు.ముదిగుబ్బ మండలానికి చెందిన యువత నిధికుమార్ , హర్షరెడ్డి , అజయ్ కుమార్, నందకుమార్, శివానంద, జగదీశ్, ప్రవీణ్ కుమార్, ప్రణవ్ కుమార్, సంతోష్, ఫిలిప్, సంతోష్ మొదలైన యువకులను పార్టీలోకి స్వాగతించారు.ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి బీజేపీ కుటుంబంలోకి సాదరంగా ఆహ్వానించారు. యువత పార్టీ సిద్ధాంతాలు, అభివృద్ధి లక్ష్యాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరడం సంతోషకరమని పేర్కొన్నారు. అలాగే, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలని, గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. యువత పెద్ద ఎత్తున పార్టీలో చేరడం హర్షణీయమని నాయకులు తెలిపారు.

ఇది న్యూస్ పేపర్ స్టైల్‌లో హైలెట్‌గా కొంచెం విస్తరించి సిద్ధం చేశాను

రాష్ట్రంలోనే 8వ స్థానం దక్కించుకున్న ధర్మవరం మహానాడు విజయవంతం

పార్టీ శ్రేణుల కష్టానికి ఫలితం : క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి

ధర్మవరం, మే 29 (మనసులో మాట) ధర్మవరం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహానాడు కార్యక్రమం రాష్ట్ర స్థాయిలో విశేష గుర్తింపు పొందిందని, రాష్ట్రవ్యాప్తంగా జరిగిన మహానాడు వేడుకల్లో ధర్మవరం నియోజకవర్గం 8వ స్థానాన్ని దక్కించుకోవడం గర్వకారణమని క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి తెలిపారు.గత రెండు రోజులుగా ధర్మవరం నియోజకవర్గం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో మహానాడు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలు పార్టీ కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలకు నిజమైన "పసుపు పండుగ"లా నిలిచాయని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ శ్రేణులు ఎంతో అంకితభావంతో, సమన్వయంతో పనిచేయడం వల్లే రాష్ట్రంలో ప్రత్యేక స్థానం సాధించగలిగామని మహేష్ చౌదరి పేర్కొన్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి నాయకుడు, కార్యకర్త, అభిమానులు, మహిళా శక్తి, యువత మరియు పార్టీ శ్రేణులందరికీ ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఇకపై కూడా పరిటాల శ్రీరామ్ నాయకత్వంలో పార్టీ బలోపేతానికి అందరూ ఐక్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

శ్రీ సత్యసాయి జిల్లాను మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

అధికారులకు జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆదేశం

పుట్టపర్తి, మే 29 (మనసులో మాట)
శ్రీ సత్యసాయి జిల్లాను మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించిన జిల్లా స్థాయి ఎన్-కార్డ్ (నీజూ=ణ) కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్‌తో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాల రవాణా, విక్రయాలు, వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని సూచించారు. గత కేసుల్లో నిందితులపై నిరంతర నిఘా ఉంచి అవసరమైన చోట బైండోవర్ చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో బెల్ట్ షాపులను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా పాఠశాలలు, కళాశాలలు మరియు గ్రామ స్థాయిలో విస్తృత

అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. డ్రగ్స్ నియంత్రణలో భాగంగా పోలీస్ శాఖతో పాటు అనుబంధ శాఖలు సంయుక్తంగా తనిఖీలు మరింత ముమ్మరం చేస్తున్నాయని అధికారులు తెలిపారు. ఇకపై క్షేత్రస్థాయిలో అత్యాధునిక డ్రగ్ టెస్టింగ్ కిట్లను వినియోగించనున్నట్లు వెల్లడించారు. ఈ కిట్ల ద్వారా గత ఒక నెలలో డ్రగ్స్ వినియోగించిన వారిని శాంపిల్స్ ఆధారంగా సులభంగా గుర్తించే అవకాశం ఉంటుందని వివరించారు. కాలేజీలు, రద్దీ ప్రాంతాలు మరియు అనుమానాస్పద ప్రదేశాల్లో ప్రత్యేక బృందాలతో తనిఖీలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. మత్తుపదార్థాల రవాణా, విక్రయాలు లేదా వినియోగానికి పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అనంతపురం అసిస్టెంట్ కమిషనర్ ప్రసాద్, డీపీఈఓ గోవింద నాయక్, ఏఈఎస్ నరసింహులు మరియు పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రజలకు ఎండ తీవ్రత నుండి ఉపశమనం కలిగించేందుకు శ్రీ సీతమ్మ జలధార మజ్జిగ చలివేంద్రం

- హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ రాష్ట్ర కో - ఆర్డినేటర్ డాక్టర్ కోటా సునీల్ కుమార్ స్వామి
- గూడూరు పట్టణంలో శ్రీ సీతమ్మ జలధార మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు
- శ్రీ విజయ దుర్గ అమ్మవారి ఉపపీఠం మరియు హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు
- 37వ రోజుకు చేరిన శ్రీ సీతమ్మ జలధార మజ్జిగ చలివేంద్రం

గూడూరు (మనసులో మాట) మే 29: వేసవి తీవ్రతను దృష్టిలోఉంచుకుని ప్రజలకు ఉపశమనం కలిగించేలా చలివేంద్రాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు గూడూరు పట్టణానికి చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త శ్రీ విజయ దుర్గ అమ్మవారి ఉపపీఠం అధిపతి మరియు హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ రాష్ట్ర కో ఆర్డినేటర్, ప్రముఖ న్యాయవాది, చార్టర్డ్ అకౌంటెంట్ డాక్టర్ కోటా సునీల్ కుమార్ స్వామి గూడూరు పట్టణంలోని మార్కెట్ సెంటర్ నందు 37 రోజుల క్రితం శ్రీ సీతమ్మ జలధార మజ్జిగ చలివేంద్రం ప్రారంభించిన కోటా సునీల్ కుమార్ స్వామి ప్రతీ రోజు ఉదయం నుండి సాయంత్రం వరకువందలాది మంది పాదచారులు, కార్మికులు, వాహనదారులకు మజ్జిగ పంపిణీ చేసి వారి దాహార్తిని తీర్చుతున్నారు. ఈ సందర్భంగా కోటా సునీల్ కుమార్ స్వామి మాట్లాడుతూ వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలు

ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో చల్లటి మంచినీరు, మజ్జిగ వంటి శీతల పానీయాలను అందుబాటులో ఉంచడం అవసరమని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేకంగా రహదారులపై ప్రయాణించే పాదచారులు, ఆటో డ్రైవర్లు, కూలీలు, రోజువారీ పనుల కోసం బయట తిరిగే కార్మికులకు ఈ చలివేంద్రాలు ఎంతో ఉపశమనం కలిగిస్తాయని తెలిపారు. ప్రజలకు ఎండ తీవ్రత నుండి ఉపశమనం కలిగించేందుకు గూడూరు పట్టణంలో చలివేంద్రాలను ఏర్పాటు చేసి మజ్జిగ, చల్లటి మంచినీరు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. వేసవి కాలంలో ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,

ముఖ్యంగా ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు అత్యవసర పరిస్థితులు తప్ప బయటకు రావద్దని ప్రజలకు సూచించారు. వృద్ధులు, చిన్నపిల్లలను ఎండకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మజ్జిగ, కొబ్బరి నీరు, నిమ్మరసం వంటి శీతల పానీయాలను తరచూ తీసుకోవడం ద్వారా వడదెబ్బలను నివారించవచ్చని తెలిపారు. శ్రీ విజయ దుర్గ అమ్మవారి ఉపపీఠం మరియు హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేసవి కాలంలో ప్రజలకు ఉపశమనం కలిగించే సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, రహదారుల వెంట ఏర్పాటు చేసిన చలివేంద్రాల ద్వారా పాదచారులు, వాహనదారులకు ఉచితంగా చల్లటి మంచినీరు, మజ్జిగ అందజేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలు కూడా ఈ కార్యక్రమాలను వినియోగించుకుని ఆరోగ్యాన్ని కాపాడు కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోచంద్రన్న, భాగ్యమ్మ, లలితమ్మ, చందు, మనోహర్ రాజు, వెంకటేష్, సాయి, శివయ్య తదితరులు పాల్గొన్నారని వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యేను కలిసిన ప్రముఖ సినీ నటుడు నితిన్

శ్రీకాళహస్తి మే 29 (మనసులో మాట) :
ప్రముఖ సినీ నటుడు నితిన్ స్థానిక ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నివాసం వద్ద ఆయనకు అభిమానులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. సమావేశంలో పరస్పర విషయాలపై చర్చించినట్లు తెలిసింది. అనంతరం ఎమ్మెల్యే నటుడు నితిన్‌కు శాలువా కప్పి సత్కరించగా, నితిన్ కూడా కృతజ్ఞతలు తెలిపారు. నితిన్ రాకతో అభిమానులు పెద్ద సంఖ్యలో చేరుకుని ఆయనతో ఫోటోలు దిగేందుకు ఆసక్తి చూపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, అభిమానులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

డీఎస్సీ నియమకాలలో సిబిఐ విచారణ జరిపించాలి

పలమనేరు మే 29(మనసులో మాట) : పద్మశ్రీ సర్కిల్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ప్లే కార్డులతో నిరసన చేపట్టారు. అనంతరం వారందరూ ఆర్డీవో కార్యాలయంలో డీఎస్సీ నియామకాలలో సిబిఐ విచారణ జరిపించాలని ఆర్డీవో కార్యాలయంలో ఉన్న అధికారులకు వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం నాయకులు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రంలో నిర్వహించిన డీఎస్సీ నియమకాల ప్రక్రియ పై నిరుద్యోగ యువతలో తీవ్రమైన అవమానాలు ఆందోళన నెలకున్నాయి. మెగా డీఎస్సీ పేరుతో ప్రభుత్వ నిరుద్యోగులకు ఆశ చూపించి చివరకు వారి భవిష్యత్తులో చెలగాటమాడిందనే భావన బలపడుతుందన్నారు. కోర్టుఆదేశాలను వెంటనే అమలు చేసి నష్టపోయిన అభ్యర్థులకు న్యాయం చేయాలి. మెరిట్ లిస్టులు మార్కుల ఎంపిక వివరాలను పూర్తిగా ప్రజలకు వెల్లడించాలి. డీఎస్సీ నియామకాలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో లేదా సిబిఐతో న్యాయ విచారణ జరపాలి. నిరుద్యోగ యువత భవిష్యత్తు రాజకీయ ప్రయోజనాల కోసం బలి కాకూడదన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ సెక్రటరీ నరేష్, నాగేంద్ర, మహేష్, ప్రసాద్ రెడ్డి,అశ్వత్తా, జనార్ధన్, భరత్, తులసి, సుమేర్, పృథ్వి,కళ్యాణ్, నితీష్, మహేష్ బాబు, తరుణ్, రంజిత్,సునీల్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి రూరల్ ఎస్సై వెంకటేష్‌కు సీఐగా పదోన్నతి

శ్రీకాళహస్తి మే 29 (మనసులో మాట) : శ్రీకాళహస్తి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న వెంకటేష్ సీఐగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది, స్నేహితులు మరియు పలువురు ప్రజాప్రతినిధులు ఆయనకు అభినందనలు తెలిపారు. తన సేవా కాలంలో వెంకటేష్ క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి ప్రజలకు చేరువగా పనిచేశారని పలువురు కొనియాడారు. పదోన్నతి సందర్భంగా ఆయనను పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇకపై కూడా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఉపాధి హామీ పనుల నాణ్యత పరిశీలించిన ఎంపీడీవో. హాజీవలి !!!

ముదిగుబ్బ మే 29: (మనసులో మాట) దేవరగుట్ట పల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను శుక్రవారం ముదిగుబ్బ మండల ఎంపీడీవో హాజీవలి పరిశీలించారు. పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తి లేదని, జాబ్ కార్డు దారులు అందరూ ఉపాధి హామీ పనుల వద్ద తప్పనిసరిగా హాజరుకావాలని లేకపోతే వారి హాజరు చెల్లదని పేర్కొన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు తరచూ పనుల నాణ్యత పై రిపోర్ట్ అందిస్తూ ఉండాలని సూచించారు. గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించి వారి అభివృద్ధిని మెరుగుపరిచి, పారదర్శకతను పెంచాలని ఉపాధి హామీ సిబ్బంది కి తెలిపారు.

కర్ర లోడ్ వాహనాలతో సైదాపురం బస్టాండ్లో ట్రాఫిక్ జామ్

నెల్లూరు /సైదాపురం(మనసులో మాట) మే 29: నెల్లూరు జిల్లా పరిధిలోని సైదాపురం బస్టాండ్ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకూ తీవ్రమవుతోంది. కాలువ పనులు, వేప, కర్రతమ్మ కర్ర లోడ్ వాహనాల రాకపోకలతో గురువారం రాత్రి భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది.

వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడగా ఎస్ఐ దుర్గాప్రసాద్ సిబ్బందితో చేరుకుని ట్రాఫిక్ను క్రమబద్ధీకరించారు. బస్టాండ్ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రమాద భాధితునికి 5 వేలు ఆర్థిక సాయం...

గూడూరు (మనసులో మాట) మే 29:నెల్లూరు జిల్లా చిల్లకూరు మండలం బూదనం గ్రామం అరుంధతీయ వాడకు చెందిన కలిచేటి కృష్ణయ్య అనువారు రోజు వారి కూలి పని ముగించుకుని తిరిగి ఇంటి కి వచ్చు సమయం లో రోడ్ ప్రమాదం లో మృతి చెందటం జరిగినది. ఆ యొక్క పేద కుటుంబమునకు దహన సంస్కారములు నిమిత్తం సూరానేని రామచంద్ర రావు వారి కుటుంబానికి 5000 ఆర్థిక సహాయం చేయటం జరిగినది.

మా కుటుంబమునకు ఆర్థిక సహాయం అందించండి.

ధర్మవరం మే 29 (మనసులో మాట) పట్టణములోని రామ్ నగర్ లో యు. శ్రీనివాసులు ఆర్టిస్టుగా ఉంటూ కూలి మగ్గం నేస్తూ తన కుటుంబాన్ని పోషించేవాడు. ఇటీవల గుండెపోటుతో మృతి చెందడం వల్ల వారి కుటుంబం ఆర్థిక పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతోంది. మృతులకు భార్య కవిత తో పాటు ఇద్దరు కుమార్తెలు లిఖిత, ప్రణీత ఉన్నారు. లిఖిత చదువులో మంచి శ్రద్ధ ఉండడం వల్ల ప్రస్తుతం తిరుపతిలో ఫిజియోథెరపీ ఫైనల్ ఇయర్ చదువుతోంది. తదుపరి రెండవ కుమార్తె ప్రణీత పట్టణంలోని కొత్తపేటలో గల మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతోంది. నాన్న మృతి కావడంతో కుటుంబం ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటుంది. ఈ సందర్భంగా తల్లి కవిత, ఇద్దరు కుమార్తెలు మాట్లాడుతూ నాన్న మరణం మాకెంతో బాధను కలిగిస్తుందని, కుటుంబ పోషణను మా అమ్మ కూలి మగ్గం నేర్చుకుంటూ మమ్ములను పోషిస్తూ ఉన్నదని తెలిపారు.

లిఖిత అను నాకు ఫైనల్ ఇయర్ చదువుకు, ఇతర చదువు ఖర్చులకు గాను రెండు లదక్షల రూపాయలు అవసరమున్నదని బాధను వ్యక్తం చేశారు. తదుపరి కొన్ని సంవత్సరాల కిందట మా అవ్వ గారి స్థలములో బ్యాంకులో 5 లక్షల వరకు లోను తీసుకోవడం జరిగిందని, నాన్న బ్రతికున్న సమయంలో రెండు లక్షల వరకు కట్టడం జరిగిందన్నారు. ఇప్పుడు 3 లక్షల రూపాయలు బ్యాంకుకు అప్పు ఉన్నామని, బ్యాంకు వారు కూడా అప్పు కట్టకపోతే వేలంపాట వేస్తారన్న నోటీసులు కూడా అందాయని వారు కన్నీటి పర్యంతమయ్యారు. మా పోషణకు కూడా కష్టంగా ఉందని వారు బాధని వ్యక్తం చేశారు. తాము చదువుకొని అమ్మను పోషించేందుకు ఎంతో ప్రయత్నం చేస్తున్నామని, దాతలు ముందుకొచ్చి మా కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. చదువుకునేందుకు సరియైన ఆర్థిక శోభతో లేకున్నందునే దాతలను వేడుకుంటున్నామని తెలిపారు. కావున దాతలు ఎవరైనా మాకు ఆర్థిక సహాయమును చేయదలచిన వారు ఎస్బిఐ అకౌంట్ నెంబర్ 32052073298, ఐఎఫ్ఎస్సి కోడ్ ఎస్బిఐఎన్ 0000250 లేదా ఫోన్ పే నెంబర్ 9490432423 కు ఆర్థిక సహాయాన్ని అందించాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఇంజనీరింగ్ శాఖల పనుల్లో వేగం పెంచాలి

- అభివృద్ధి పనులను గడువులోగా పూర్తి చేయాలి
- ప్రజలకు నాణ్యమైన మౌలిక వసతులు అందించడమే లక్ష్యం
- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

అన్నమయ్య జిల్లా బ్యూరో మనసులోమాట , మే 29:జిల్లాలో వివిధ ఇంజనీరింగ్ శాఖల పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

శుక్రవారం మదనపల్లి కలెక్టరేట్లోని కోర్టు హాలులో ఇంజనీరింగ్ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయా శాఖల పనుల పురోగతి, పెండింగ్ అంశాలు, ఎదురవుతున్న సమస్యలపై అధికారులతో సమగ్రంగా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో సాగునీరు, తాగునీరు, రహదారులు, విద్యుత్, సంక్షేమ భవనాల నిర్మాణం వంటి మౌలిక వసతుల అభివృద్ధిలో ఇంజనీరింగ్ శాఖల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తే అభివృద్ధి పనులు వేగంగా పూర్తై ప్రజలకు త్వరగా ప్రయోజనం చేకూరుతుందని అన్నారు.

ఇరిగేషన్ శాఖ పరిధిలో హెచ్ఎన్ఎస్ఎస్ ఫేజ్-2లో నీవా బ్రాంచ్ కాలువ ఆధునీకరణ పనుల పురోగతిని సమీక్షించారు. కాలువ ఆధునీకరణ, బ్యాలెన్స్ పనులు, నిర్మాణాలు, కాలువ లైనింగ్ తదితర అంశాలపై అధికారులు వివరించారు. భూసేకరణ, సాంకేతిక అనుమతులు, టెండర్ ప్రక్రియలను వేగవంతం చేసి రైతులకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జలధార -- జలహారతి కార్యక్రమం కింద ఫీడర్ ఛానల్ పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖల పరిధిలో గ్రామీణ తాగునీటి సరఫరా, పైప్‌లైన్ నెట్‌వర్క్, సమ్మర్ కంటింజెన్సీ పనుల పురోగతిని సమీక్షించారు. వేసవికాలంలో ఎక్కడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అవసరమైనచోట ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని సూచించారు. జల్ జీవన్ మిషన్, అమృత్ 2.0 పథకాల కింద చేపట్టిన వాటర్ సప్లై అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.

మదనపల్లి, పుంగనూరు, బి.కొత్తకోట తదితర పట్టణాల్లో అమృత్ 2.0 కింద చేపట్టిన నీటి సరఫరా, పంపింగ్ మెయిన్‌లు, ఓహెచ్ఎస్ఆర్‌లు, పంప్ హౌస్‌లు, పంపిణీ నెట్‌వర్క్ పనుల పురోగతిని అధికారులు వివరించారు. మదనపల్లిలో చిప్పిలి వాటర్ సప్లై స్కీమ్ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

స్వచ్ఛ భారత్ మిషన్ అర్బన్ కింద మున్సిపాలిటీల్లో నిర్మిస్తున్న మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ (ఎంఆర్ఎఫ్) ప్లాంట్ల పురోగతిని కూడా సమీక్షించారు. ఘన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేసి పట్టణాల్లో పరిశుభ్రతను మెరుగుపరచాలని సూచించారు.

ఏపీఈడబ్ల్యూఐడీసీ పరిధిలో సంక్షేమ శాఖలకు చెందిన హాస్టళ్లు, పాఠశాల భవనాలు, గర్ల్స్ హాస్టళ్లు, సైనిక్ స్కూల్, మైనారిటీ వెల్ఫేర్, పాలిటెక్నిక్ హాస్టళ్లు తదితర నిర్మాణ పనుల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. పూర్తికాని పనులను త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. బిల్లుల పెండెన్సీ, స్థల సమస్యలు, కాంట్రాక్టు అంశాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు.

ఏపీఎస్పీడీసీఎల్ మరియు ట్రాన్స్‌కో పరిధిలో విద్యుత్ సరఫరా, వ్యవసాయ కనెక్షన్లు, సోలార్ ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాల బలోపేతం అంశాలపై సమీక్షించారు. ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించడంతో పాటు, రైతులకు ఎటువంటి అంతరాయం లేకుండా విద్యుత్ అందించాలని కలెక్టర్ ఆదేశించారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... అభివృద్ధి పనుల విషయంలో నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. ప్రతి శాఖ పనులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, అవసరమైతే ఉన్నతస్థాయికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు. వర్షాకాలానికి ముందే రహదారులు, భవనాలు, తాగునీటి, డ్రైనేజీ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో వివిధ ఇంజనీరింగ్ శాఖల జిల్లా అధికారులు, ఇంజనీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

నెల్లూరు జిల్లా ఉద్యమ నిర్మాత కామ్రేడ్ జక్కా వెంకన్న....

సిపిఎం సీనియర్ నాయకులు కటికాల వెంకటేశ్వర్లు

గూడూరు (మనసులో మాట) మే 29: నెల్లూరు జిల్లా ఉద్యమ నిర్మాత కామ్రేడ్ జక్కా వెంకన్న ఎనిమిదవ వర్ధంతి సందర్భంగా గూడూరు సిపిఎం పార్టీ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు సీనియర్ నాయకులు కటికాల వెంకటేశ్వర్లు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ జక్కా వెంకన్న భూస్వామి కుటుంబంలో జన్మించి పేదల హక్కుల కోసం జీవితాన్ని సర్వస్వం త్యాగం చేసిన గొప్ప మార్క్ స్ట్ నాయకుడని 1930 నవంబర్ మూడున నెల్లూరు జిల్లా కోవూరు తాలూకా దామరమడుగు గ్రామంలో జక్కా రమణారెడ్డి,శంకరమ్మ దంపతులకు జన్మించారని ప్రాథమిక విద్య దామరమడుగులో ఉన్నత విద్య బుచ్చిరెడ్డిపాలెం, నెల్లూరులో కొనసాగిందని దక్షిణ కమ్యూనిస్టు ఉద్యమ నేత పుచ్చలపల్లి సుందరయ్య పెద్దమ్మ మనవడు కావడం వల్ల చిన్నతనం నుంచే ఆయన భావజాలంతో ప్రభావితులయ్యారని సుందరయ్య స్ఫూర్తితో తన పేరులోని కుల చిహ్నమైన రెడ్డిని తొలగించుకొని చట్టబద్ధంగా వెంకయ్యగా మార్చుకున్నారని అంతేకాకుండా తనకు వారసత్వంగా వచ్చిన వ్యవసాయ భూమిని సైతం పేదలకు పార్టీకి అంకితం చేశారని, జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థాపక కార్యదర్శిగా 1967 లో బాధ్యతలు చేపట్టి నిరుపేదలకు వేలాది ఎకరాల భూములు దక్కేలా భూపారాటాలను నడిపారని, ప్రజా ప్రతినిధిగా 1985, 1994 లలో నెల్లూరు జిల్లా నుండి ఆంధ్రప్రదేశ్ శాసనసభ కు ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజా సమస్యలపై శాసనసభలో గళం వినిపించారని ఆయన చివరి శ్వాస విడిచేంతవరకు మార్క్ స్ట్ సిద్ధాంతాలకు కట్టుబడి సామాన్య జీవితం గడిపారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో గూడూరు సిపిఎం పార్టీ కార్యదర్శి జోగి శివకుమార్ నాయకులు పామంజి మణి, బి.వి.రమణయ్య అడపాల ప్రసాద్, ఎంబేటి చంద్రయ్య, పి.శ్రీనివాసులు,ఎస్.డి. రఫీ, బి.చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరంలోని స్థానిక షిరిడి సాయిబాబా దేవాలయంలో కోలాట సంబరాలు

ధర్మవరం మే 29 (మనసులో మాట)
ధర్మవరంలోని స్థానిక షిరిడి సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు అత్యంత ఘనంగా, వైభవంగా జరిగాయి. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగంగా నార్సింపల్లి గ్రామానికి చెందిన శ్రీ కనకదుర్గ కోలాటం బృందం వారు ప్రదర్శించిన 'భక్తకోలాటం' భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. వారు వేసిన కోలాట నృత్యాలు చూసి ఆలయానికి విచ్చేసిన భక్తులు ముగ్ధులయ్యారు. భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కోలాహలంగా మారింది.
ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. కనకదుర్గ కోలాటం బృందం ప్రదర్శన చాలా అద్భుతంగా ఉందని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఈ బృందం ఇలాంటి మరెన్నో ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టి మరిన్ని విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు.
ఈ ప్రదర్శనలో శ్రీ కనకదుర్గ కోలాట బృందం డైరెక్టర్ చంద్రశేఖర్, డైరెక్టర్ అండ్ కొరియోగ్రాఫర్ రజియా, టీం సూపర్వైజర్ అరుణ మరియు బృంద సభ్యులు పాల్గొని తమ ప్రతిభను చాటారు. ఈ కార్యక్రమానికి దేవాలయ కమిటీ సభ్యులు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు.

ఈవీఎం గోడౌన్ లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఎరియు జిల్లా ఎన్నికల అధికారి డా. ఎస్ వెంకటేశ్వర్

తిరుపతి ప్రతినిధి మే 29
జిల్లాకు సంబంధించి ఈవీఎంలను భద్రపరిచిన గోదాము వద్ద 24ఇ7 నిరంతరం నిఘా, పటిష్టమైన భద్రత ఉండాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఎన్నికల కమీషన్ ఆదేశాల మార్గదర్శకాలు ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా తిరుపతి జిల్లా రేణిగుంట విమానాశ్రయం సమీపంలోని సెంట్రల్ వేర్ హౌసింగ్ గోడౌన్ నందు భద్రపరచబడిన ఈవీఎం స్ట్రాంగ్ రూమ్, సి డబ్ల్యూ సి గోదామును శుక్రవారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాములో భద్రపరిచిన ఈవీఎం యంత్రాలు బియులు, సియూలు, వివి ప్యాట్ లను, అక్కడి భద్రతా ఏర్పాట్లను, సీసీ కెమెరాలు, సీలింగ్ తదితరాలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేసారు. అనంతరం ఈవీఎం గోడౌన్ రిజిస్టర్ నందు సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సెల్ సూపరింటెండెంట భాగ్యలక్ష్మి, రేణిగుంట తహసిల్దార్ శ్యాం ప్రసాద్ పవన్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పానగల్ గంగమ్మ ఆలయంలో అంగరంగ వైభవంగా త్రిశూల ప్రతిష్టాపన

శ్రీకాళహస్తి మే 29 (మనసులో మాట) :
శ్రీకాళహస్తిలోని పానగల్ లో వెలసిన ప్రసిద్ధ గంగమ్మ అమ్మవారి ఆలయంలో గురువారం త్రిశూల ప్రతిష్టాపన మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఉదయం నుంచే భక్తులు ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు .త్రిశూల ప్రతిష్టాపనకు ముందు ఆలయ అర్చకులు వేదమంత్రాల నడుమ గణపతి పూజ, పుణ్యాహవచనం, హోమాలు మరియు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం మంగళ వాయిద్యాల మధ్య భక్తుల జయజయధ్వానాల నడుమ త్రిశూలాన్ని ఆలయ ప్రాంగణంలో ప్రతిష్టించారు. ఈ సందర్భంగా భక్తులు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు.గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు



పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామ ప్రజల ఐక్యత, అమ్మవారి ఆశీస్సులతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో



ఉండాలని గంగమ్మ తల్లిని ప్రార్థించారు.
ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, మహిళలు, యువకులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఏడుకొండలస్వామి ఏడు శనివార వ్రతములు..

ధర్మకర్త చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్, అర్చకులు రాజేష్ ఆచార్యులు.

ధర్మవరం మే 29 (మనసులో మాట) పట్టణంలోని శ్రీనివాస నగర్ లో వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఏడుకొండలస్వామి ఏడు శనివార వ్రతములను నిర్వహిస్తున్నట్లు ధర్మకర్త చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్, ఆలయ అర్చకులు రాజేష్ ఆచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము నిర్వహించే ఏడు శనివారాల వ్రతమును ఈ సంవత్సరం కూడా నిర్వహిస్తున్నందుకు వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. జూలై 18వ తేదీ శనివారం నుండి సెప్టెంబర్ 12వ తేదీ వరకు (ప్రతివారంలో శనివారం) ఏడుకొండలస్వామి పూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఆసక్తి గల భక్తాదులు ఆలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ వ్రతం చేయడం వలన కుటుంబంలోని సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. వివాహం కాని వారికి వివాహం, సంతానం లేని వారికి సంతానం జరిగిందని వారు తెలిపారు. భగవంతుని నమ్మకముతో ఇలాంటి వ్రతములు పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి శనివారము ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పూజలు నిర్వహిస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకు అర్చకులు రాజేష్ ఆచార్యులు సెల్ నెంబర్



9985245013 కు సంప్రదించాలని తెలిపారు. కావున ఆసక్తి గల భక్తాదులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

స్వర్ణ ఆంధ్ర ఏ2047 లక్ష్య సాధనకు కార్పొరేట్ సంస్థలు, పరిశ్రమలు, ప్రభుత్వ రంగ సంస్థల భాగస్వామ్యం కీలకం

తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 29
స్వర్ణ ఆంధ్ర ఏ2047 లక్ష్య సాధనకు కార్పొరేట్ సంస్థలు, పరిశ్రమలు, ప్రభుత్వ రంగ సంస్థల భాగస్వామ్యం కీలకమని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు.
శుక్రవారం ఉదయం స్థానక జిల్లా కలెక్టరేట్ లోని విసి హాల్ నందు జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్, స్వర్ణ ఆంధ్ర్రా4 ఫౌండేషన్ (ర్రాఖీ) డైరెక్టర్ డా. వి. సాంబశివ రాజు, రాష్ట్ర ప్రధాన కార్యాలయానికి చెందిన ర్రావీఖ సభ్యులు హరికానాథ్, ఎం శ్రీనివాస్ లతో కలసి జిల్లాలోని పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ సంస్థలు, పరిశ్రమల సంఘాలు మరియు ప్రభుత్వ రంగ సంస్థల ప్రతినిధులతో స్వర్ణ ఆంధ్ర్రా4 -- జీరో పావర్టీ కార్యక్రమం అమలు మరియు భాగస్వామ్యాలపై అవగాహన కల్పించేందుకు జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వర్ణ ఆంధ్ర ఏ2047" లో భాగంగా "జీరో పావర్టీ --ర్రా4" కార్యక్రమానికి వ్యూహాత్మక భాగస్వామ్యాలు ఏర్పరచడం మరియు అవగాహన కల్పించడం ఈ సమావేశం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గుర్తించిన బంగారు కుటుంబాల అవసరాలకు అనుగుణంగా భాగస్వామ్యాల ద్వారా వీరి జీవన స్థితిగతులను అభివృద్ధి చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. సమగ్ర అభివృద్ధి సాధనలో ప్రభుత్వం మరియు ప్రైవేట్ భాగస్వామ్య సంస్థల సమిష్టి కృషి ఎంతో అవసరమని, స్వర్ణ ఆంధ్ర ఏ2047 లక్ష్య సాధనలో ఏ కుటుంబమూ వెనుకబడకూడదని పేర్కొన్నారు. ప్రభుత్వ వ్యవస్థలు, ప్రైవేట్ రంగం మరియు సమాజ భాగస్వామ్యం కలిసి పనిచేస్తే పేదరిక నిర్మూలనతో పాటు స్థిరమైన సామాజిక-ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. కార్పొరేట్ సంస్థలు మరియు ఫౌండేషన్లు తమ జూ= కార్యక్రమాలను జిల్లా అభివృద్ధి ప్రాధాన్యంతో అనుసంధానం చేసి ఆరోగ్యం, విద్య, జీవనోపాధి, మహిళా సాధికారత, శిశు సంక్షేమం, పర్యావరణం మరియు గ్రామీణాభివృద్ధి వంటి రంగాల్లో భాగస్వామ్యం కావాలని సూచించారు. పేదరిక రహిత మరియు అభివృద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్ నిర్మాణ లక్ష్యానికి మద్దతుగా పాల్గొన్న అన్ని సంస్థలు మరియు ప్రతినిధులకు జిల్లా యంత్రాంగం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ర్రాఖీ డైరెక్టర్ డా. సాంబశివ రాజు గారు మాట్లాడుతూ,ర్రా4 కార్యక్రమం కేవలం సంక్షేమ పథకం మాత్రమే కాకుండా, సమిష్టి భాగస్వామ్యం మరియు సామాజిక బాధ్యత ద్వారా స్వయం సమృద్ధి కలిగిన కుటుంబాలను నిర్మించే ప్రజా ఉద్యమమని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిపాలన మరియు ర్రాఖీ అధికారులు ర్రా4 నమూనా యొక్క లక్ష్యం, అమలు విధానం మరియు కార్యాచరణపై సమగ్ర వివరాలు అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ సంస్థలు జిల్లా పరిపాలన మరియు ర్రాఖీతో కలిసి ర్రా4 కార్యక్రమం కింద ప్రభావవంతమైన కార్యక్రమాల అమలుకు భాగస్వామ్యంతో తమ వంతుగా కృషి చేస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ పి. రాజశేఖర్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రామకృష్ణ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఏఈ మదన్ మోహన్, జిల్లా పరిశ్రమల కేంద్రశీ జనరల్ మేనేజర్ చంద్రశేఖర్, వివిధ కార్పొరేట్ సంస్థలు, పరిశ్రమలు, పబ్లిక్ సెక్టార్ యూనిట్లు (ర్రాఖం), చారిటబుల్ ఫౌండేషన్లు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు మరియు సేవాభావం కలిగిన వ్యక్తులు పాల్గొన్నారు.

ఎస్.ఈ.ఐ.ఎల్ ఎనర్జీ ఆధ్వర్యం లో... ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ అవగాహన కార్యక్రమం

టీపీ గుడూరు, 29 మే(మనసులో మాట) భారతదేశంలోని అతిపెద్ద స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తిదారులలో (ఐపీపీ) ఒకటైన ఎస్.ఈ.ఐ.ఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్... సమాజ ఆరోగ్యం మరియు శ్రేయస్సు పట్ల తన కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిబద్ధతలో భాగంగా, పొగాకు వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి, ఆరోగ్యకరమైన జీవనశైలి ఎంపికలను ప్రోత్సహించడానికి 'ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం' సందర్భంగా ఈరోజు అవగాహన కార్యక్రమాలను నిర్వహించింది. టీపీ గూడూరు మండలం మల్లికార్జునపురంలో అపోలో టెలిమెడిసిన్ నెట్‌వర్కింగ్ ఫౌండేషన్‌తో, మాచర్లవారి పాలెంలో సేవామొబ్‌తో కలసి ఈ కార్యక్రమం నిర్వహించింది. పొగాకు వినియోగంతో ముడిపడి ఉన్న తీవ్రమైన ఆరోగ్య ప్రమాదాల గురించి అవగాహన పెంచడం మరియు ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం సరైన నిర్ణయాలు తీసుకునేలా వ్యక్తులను ప్రేరేపించడం ఈ ప్రచారం యొక్క లక్ష్యం. ఆశా కార్యకర్తలతో సహా క్షేత్రస్థాయి ఆరోగ్య కార్యకర్తలు, సమాచారాన్ని వ్యాప్తి చేయడంలో, సమాజ భాగస్వామ్యాన్ని సమీకరించడంలో, పొగాకు మానేయడం వల్ల కలిగే ప్రయోజనాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తారు.
క్షేత్రస్థాయిలో పొగాకు వ్యతిరేక సందేశాన్ని సమర్థవంతంగా చేరవేసేందుకు రూపొందించిన అవగాహన సదస్సులు, సామాజిక కార్యక్రమాలు, ఇంటరాక్టివ్ ఎంగేజ్‌మెంట్‌లు ఈ చొరవలో భాగంగా ఉన్నాయి. ఈ ప్రయత్నం ద్వారా, ప్రజారోగ్యాన్ని ప్రోత్సహించడానికి మరియు అర్థవంతమైన సామాజిక అభివృద్ధి కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడానికి ఎస్.ఈ.ఐ.ఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తుందని కంపెనీ యాజమాన్యం తెలిపారు.

ప్రతి శుక్రవారం 'డ్రై డే' పాటించాలి

మునిసిపల్ కమిషనర్ భవాని ప్రసాద్

శ్రీకాళహస్తి మే 29 (మనసులో మాట) :
శ్రీకాళహస్తి పట్టణ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి ప్రతి శుక్రవారం "డ్రై డే"గా పాటించాలని మునిసిపల్ కమిషనర్ భవాని ప్రసాద్ పిలుపునిచ్చారు. దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, చికెన్ గున్యా వంటి ప్రమాదకర వ్యాధులను అరికట్టేందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. కేవలం కొద్దిపాటి నీరు నిల్వ ఉన్నా వేల సంఖ్యలో దోమలు పుట్టే అవకాశం ఉందని హెచ్చరించారు. ముఖ్యంగా వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఇళ్లలోని పూల కుండీలు, పాత టైర్లు, కొబ్బరి బోండాలు, ప్లాస్టిక్ డబ్బాలు, ఖాళీ పాత్రలు, ఫ్రిజ్ ట్రేలు, వాటర్ ట్యాంకులు వంటి ప్రదేశాల్లో నిల్వ ఉన్న నీటిని తరచూ తొలగించాలని సూచించారు. వారానికి ఒకరోజు అయినా ఇంటి పరిసరాలను పూర్తిగా పరిశీలించి నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.దోమల వ్యాప్తి పెరిగితే ప్రజలు జ్వరాలు, వైరల్ వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని, చిన్నపిల్లలు మరియు వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పరిశుభ్రమైన వాతావరణం ఉంటేనే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.మునిసిపల్ సిబ్బంది పట్టణంలోని కాలనీలు, మురుగు కాలువలు, ఖాళీ స్థలాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ప్రజలు కూడా తమ వంతు బాధ్యతగా పరిశుభ్రతకు సహకరించాలని కోరారు."స్వచ్ఛమైన పరిసరాలు -- ఆరోగ్యకరమైన జీవితం" అనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ డ్రై డే కార్యక్రమంలోభాగస్వాములు కావాలని మునిసిపల్ కమిషనర్ భవాని ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

తుంపర్తి కాలనీని మున్సిపాలిటీలో విలీనం చేయాలి

.. ఆర్ ఎస్ పి పార్టీ రాష్ట్ర నాయకుడు మంజుల నరేంద్ర, బీఎస్పీ పార్టీ అధ్యక్షుడు సాకే వినయ్ కుమార్.

ధర్మవరం మే 29 (మనసులో మాట) పట్టణంలోని
తుంపర్తి కాలనీ మున్సిపాలిటీ లోకి విలీనం చేయాలని తుంపర్తి కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయం నందు తుంపర్తి కాలనీ వాసులు , ప్రజాసంఘాల నాయకులు కలిసి డిఆర్ఓ కొండన్నకు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆర్ఎస్పి పార్టీ రాష్ట్ర నాయకుడు మంజుల నరేంద్ర, బీఎస్పీ పార్టీ అధ్యక్షుడు సాకే వినయ్ కుమార్, కాలనీ ప్రజలు మాట్లాడుతూ ధర్మవరం పట్టణానికి సుమారు ఆరు కిలోమీటర్ల దూరంలో గత ప్రభుత్వ కాలంలో ఏర్పడిన తుంపర్తి కాలనీని ధర్మవరం మున్సిపాలిటీలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం ధర్మవరం మున్సిపాలిటీలో 40 వార్డులను 48 వార్డులుగా విస్తరిస్తున్న నేపథ్యంలో తుంపర్తి కాలనీని కూడా మున్సిపాలిటీ పరిధిలో చేర్చాలని వారు కోరారు. ఇప్పటికే కాలనీలో సుమారు 1500 పైచిలుకు కుటుంబాలు జీవనం సాగిస్తున్నప్పటికీ, ఇప్పటివరకు ఎటువంటి మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.కాలనీలో ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వ రేషన్ షాపు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేయాలని, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల ప్రాథమిక అవసరాలను వెంటనే తీర్చకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో హరికుమార్,రవి,కృష్ణా,చాంద్రాయుడు, రామాంజనేయులు తుంపర్తి కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నరుకూరు లో అమరజీవి జక్కా వెంకయ్య 8వ వర్ధంతి

టీపీ గూడూరు మే 29 (మనసులో మాట)

అమరజీవి కామ్రేడ్ జెక్కా వెంకయ్య 8వ వర్ధంతి

పురస్కరించుకొని నరుకూరు సెంటర్ , పేడూరు మరియు టి పి గూడూరు ఇస్క పాలెం గ్రామాలలో జక్కా వెంకయ్య వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.

ఈ కార్యక్రమాలలో నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మారుబోయిన రాజా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య మండల కమిటీ సభ్యులు బండి శౌరి పాల్గొని మాట్లాడుతూ...భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), ఉద్యమ నిర్మాత కామ్రేడ్ జక్కా వెంకయ్య దామరమడుగు గ్రామంలో సిపిఎం పార్టీ కేంద్రంగా చేసుకొని 70 ఏళ్లకు పైగా స్వచ్ఛమైన, ఆదర్శవంతమైన విప్లవ నాయకుడిగా జీవితాన్ని గడిపారని సమాజంలో అణగారిన వర్గాల బాగుకోసం, వ్యవసాయ కూలీలపై జరుగుతున్న దోపిడీలకు వ్యతిరేకంగా పోరాడారని బంజరు, మిగులు భూములు, చెరువు లోతట్టు భూములు సేకరించి పేదలకు దక్కేలా ఎన్నో వర్గ పోరాటాలు నడిపారని నీటి పారుదల, రైతాంగ సమస్యలు మరియు జిల్లాలో చెరువుల నిర్వహణ, నీటి పారుదల, వ్యవసాయ రంగంపై ఆయనకు అపారమైన అనుభవం ఉన్నదని,సోమశిల ప్రాజెక్టులో పంటలకు తగినంత నీరు లేనప్పుడు ఆయన సలహాలు, సూచనలు సాగునీరు అందడానికి ఎంతగానో తోడ్పడ్డాయని తెలిపారు.1979 మే నెలలో వచ్చిన తుఫాను సందర్భంగా నష్టపోయిన రైతుల సమస్యల పరిష్కారం కోసం పోరాడరని మతసామరస్యం కోసం ఉదయగిరి నుంచి నెల్లూరు వరకు జరిగిన పాదయాత్రలో నాయకత్వ పాత్ర వహించారని,జిల్లాలో జరిగిన అల్లర్లకు వ్యతిరేకంగా, మతసామరస్య రక్షణకై ఎన్నో ధర్నాలలో ప్రధాన పాత్ర పోషించారని, 1957లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో కమ్యూనిస్టు పార్టీ తరపున సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని . అనేక గ్రామాలలో పేదవాడలకు మంచినీరు, వీధి కాలువలు, రోడ్లు, విద్యుత్ వసతి కల్పించారని, తన చిన్నతనంలోనే 1951 నుండి 15 రోజులు, 1965 నవంబర్‌లో రాజమండ్రిలో 1 సంవత్సరం 6 నెలలు, మరియు 1975 ఎమర్జెన్సీ సమయంలో 19 నెలలు ప్రజా ఉద్యమాల కోసం జైలు జీవితం గడిపారన్నారు. వారి ఆశయ సాధన కోసం మనందరం మండలంలో సిపిఎం పార్టీ ని ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు రాజయ్య కొండయ్య ఆటో యూనియన్ కార్యదర్శి ఆరని గోపి శివ వెంకట శేషయ్య దయాకర్ ఆకుల రఘు మరియు మహిళా సంఘం నాయకులు అజ్మా మరియు ఆటో కార్మికులు భూ పోరాట కార్మికులు ప్రజలు సిపిఎం పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి..

మంత్రి రాంప్రసాద్ రెడ్డి రెడ్డి

అన్నమయ్య జిల్లా బ్యూరో మనసులో మాట మే 29రాయచోటి నియోజకవర్గం చిన్నమండెం మండలం పడమటి కోన గ్రామం బో రెడ్డి గారి పల్లిలోని తన సొంత నివాసంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన డ క్రీడాశాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిగారు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వివిధ మండలాలు, గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను మంత్రి గారి దృష్టికి తీసుకువచ్చారు. తాగునీరు, సీసీ రోడ్లు, డ్రైనేజీ, పెన్షన్లు, రెవెన్యూ, హౌసింగ్, విద్యుత్ మరియు ఇతర వ్యక్తిగత సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు.ప్రతి సమస్యను ఓర్పుతో విన్న మంత్రి గారు సంబంధిత శాఖ అధికారులతో వెంటనే మాట్లాడి సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం జరిగేలా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించడం తమ బాధ్యత అని తెలిపారు. రాయచోటి నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై నిర్వహించిన మీడియా సమావేశంలో...

జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్

తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 29 స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ూ×=) కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న నేపథ్యంలో మీడియా సమావేశం నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆఫ్ ఇండియా వివిధ రాష్ట్రాల్లో నిర్వహిస్తున్న ూ×= ప్రక్రియలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో కూడా చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ూ×= ప్రక్రియపై విస్తృతంగా అవగాహన కల్పించినట్లు తెలిపారు. జూన్ 5 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ూ×= ప్రక్రియ ప్రారంభం కానుందని తెలిపారు. జూన్ 5 నుంచి జూన్ 14 వరకు దీూలు, జుూలు, ూజుూలు, జిల్లా ఎన్నికల అధికారులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. ఇదే సమయంలో ఎన్యుమరేషన్ ఫారాల ముద్రణ, పంపిణీకి సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేస్తామని చెప్పారు. ఇంటింటికీ ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని దీూలకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. జూన్ 15 నుంచి జూలై 14 వరకు దీూలు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరిస్తారని ఇది మొత్తం ూ×= ప్రక్రియలో అత్యంత కీలకమైన దశ అని పేర్కొన్నారు. 2026 ఓటరు జాబితా ఆధారంగా ప్రతి ఓటరికి ఎన్యుమరేషన్ ఫారం అందజేయబడుతుందని, ఓటరు ఇంట్లో లేని పరిస్థితిలో రెండు ఫారాలను ఇంటివద్ద వదిలి వెళ్తారని వివరించారు. ఓటర్లు ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తిగా నింపి దీూలకు తిరిగి అందజేయాలని కోరారు. రాజకీయ పార్టీల దీూల ద్వారా రోజుకు గరిష్టంగా 50 ఫారాల వరకు సమర్పించవచ్చని తెలిపారు. నేరుగా లేదా ఆన్లైన్ ద్వారా కూడా ఫారాలు సమర్పించే అవకాశం కల్పించామని చెప్పారు. 2002లో నిర్వహించిన ఓటరు జాబితాతో తమ వివరాలను లింక్ చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. తమ ఓటు, లేదా తల్లిదండ్రులు, లేదా తాతముత్తాతల ఓటరు వివరాలతో మ్యాపింగ్ చేసుకోవచ్చన్నారు. 2002లోని నియోజకవర్గం, పార్ట్ నంబర్, సీరియల్ నంబర్, పోలింగ్ స్టేషన్ వివరాలు అందించినట్లయితే, ఆ వివరాలను పరిశీలించి డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో పేర్లు చేర్చబడతాయని పేర్కొన్నారు.

2002 రికార్డులతో లింక్ కాలేని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, జూలై 21 నుంచి ఆగస్టు 20 వరకు క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ ప్రక్రియ కొనసాగుతుందని ఈ సమయంలో డ్రాఫ్ట్ రోల్‌లో పేరు లేని వారు ఎన్నికల కమిషన్ సూచించిన 11 రకాల ధృవీకరణ పత్రాలలో ఏదో ఒకటి సమర్పించి క్లెయిమ్ చేసుకోవచ్చని తెలిపారు. ఇందుకుగాను జనన ధృవీకరణ పత్రం, పాస్‌పోర్ట్, ప్రభుత్వ గుర్తింపు కార్డు, పెన్షన్ పేమెంట్ ఆర్డర్, విద్యార్హత సర్టిఫికెట్లు, శాశ్వత నివాస ధృవీకరణ పత్రం, ఫారెస్ట్ రైట్స్ సర్టిఫికెట్, కుల ధృవీకరణ పత్రం, ఫ్యామిలీ రిజిస్టర్, ఇల్లు లేదా స్థలానికి సంబంధించిన పత్రాలు వంటి ఆధారాలను సమర్పించవచ్చని తెలిపారు. డ్రాఫ్ట్ రోల్‌పై ఎవరైనా అభ్యంతరాలు ఉంటే దీూ నిర్ణయంపై జుూకి, జుూ నిర్ణయంపై ణజూకి, ణజూ నిర్ణయంపై జజూకి అప్పీల్ చేసే అవకాశం ఉందన్నారు. క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ కాలంలో కొత్త ఓటర్లు ఖీశీతీఎ-6 ద్వారా నమోదు చేసుకోవచ్చని, అడ్రస్ మార్పులు, ఓటు బదిలీలు కూడా చేసుకోవచ్చని తెలిపారు. జూలై 21న డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదల చేయబడుతుందని, సెప్టెంబర్ 22న తుది ఓటరు జాబితా ప్రకటించబడుతుందని వెల్లడించారు. ఎవరి ఓటును కూడా అన్యాయంగా తొలగించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. డ్రాఫ్ట్ రోల్‌లో పేరు లేకపోయినా క్లెయిమ్స్ ద్వారా అవకాశం ఉంటుందని తెలిపారు. దీూలు ఇంటింటికీ నోటీసులు అందజేస్తారని పేర్కొన్నారు. పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ కూడా సమాంతరంగా చేపడుతున్నామని తెలిపారు. 1200 మందికి పైగా ఓటర్లు ఉన్న పోలింగ్ స్టేషన్లను విభజించడం, ఒకే కుటుంబ సభ్యులను ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలోకి తీసుకురావడం వంటి చర్యలు తీసు కుంటామని పేర్కొన్నారు. జూలై 14లోపు పోలింగ్ స్టేషన్ల ఫైనలైజేషన్ పూర్తి చేస్తామని తెలిపారు.ప్రతి ఓటరు తమ దీూ లేదా దీూలను సంప్రదించాలని సూచించారు. పాత ఓటరు వివరాలను జశీవతీం.వషఅ.స్త్రశీజ.అఅ వెబ్‌సైట్‌లో పరిశీలించుకోవచ్చన్నారు. పరిశుభ్రమైన, ఖచ్చితమైన ఓటరు జాబితా తయారీకి ప్రజలు, రాజకీయ పార్టీలు, మీడియా సహకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

ధర్మవరం చేనేత ప్రత్యేకతలను కేంద్ర మంత్రికి వివరించిన డిజైనర్ నాగరాజు

ధర్మవరం, మే 29 (మనసులో మాట) విజయవాడలోని ఇంటర్నేషనల్ హోటల్ నోవోటెల్‌లో నిర్వహించిన జాతీయ చేనేత ప్రముఖుల సమావేశంలో ధర్మవరం పట్టణానికి చెందిన జాతీయ అవార్డు గ్రహీత, ప్రముఖ డిజైనర్ జూజారే నాగరాజు ప్రత్యేక ఆహ్వానితుడిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేంద్ర చేనేత శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు ధర్మవరం పట్టు చీరల విశిష్టతలను నాగరాజు వివరించారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ధర్మవరం పట్టు చీరల నాణ్యత, చేనేత కార్మికుల నైపుణ్యం, సంప్రదాయ డిజైన్ల ప్రత్యేకత, ఆధునిక డిజైనింగ్ ప్రాముఖ్యత గురించి ఆయన విపులంగా వివరించారు.అదేవిధంగా ధర్మవరం ప్రాంతానికి మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ మంజూరు చేసినందుకు ధర్మవరం చేనేత కార్మికుల తరపున కేంద్ర మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కైలాసంలో కొలువై ఉన్న శివపార్వతుల రూపాలతో రూపొందించిన ప్రత్యేక పట్టు వస్త్రాన్ని కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్‌కు నాగరాజు కానుకగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత శాఖ మంత్రి సవితమ్మ, టీటీడీ బోర్డు సభ్యురాలు సుచిత్ర యెల్ల, స్పెషల్ ఆఫీసర్ సిసోడియా, రాష్ట్ర చేనేత కమిషనర్ శ్రీమతి రేఖారాణి తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

పుస్తకాల పేరుతో వేల రూపాయల వ్యాపారమా

.ప్రైవేట్ పాఠశాలల దోపిడీపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి: ఏఐఎస్యూ జిల్లా అధ్యక్షుడు కనుమ దామోదర్

ధర్మవరం మే 29 (మనసులో మాట) పట్టణంలోని పలు ప్రైవేట్ పాఠశాలలు పుస్తకాల పేరుతో వేల రూపాయలు వ్యాపారం చేస్తున్నాయని ఆ ప్రైవేట్ పాఠశాలల దోపిడీపై విద్యాశాఖ అధికారులు వెనివెంటనే చర్యలు తీసుకోవాలని ఏఐఎస్యూ జిల్లా అధ్యక్షుడు కనుమ దామోదర్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని విద్యాశాఖ అధికారి కార్యాలయంలో వారు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలోని పలు ప్రైవేట్ పాఠశాలలు పుస్తకాల పేరుతో వేల రూపాయలు వసూలు చేస్తున్నారు ఒకటవ తరగతికి 5,000 నుంచి 10,000 వేల రూపాయల వరకు పుస్తకాలు విక్రయిస్తున్నారని తెలిపారు. నిబంధనల ప్రకారం విద్యాసంస్థల పేరుతో ముద్రించిన పుస్తకాలు అమ్మకూడదని ఉన్నప్పటికీ ఆ నిబంధనలను తుంగలో తొక్కుతూ ఒక రూములలో డంపు చేసుకొని వేల రూపాయలకు పుస్తకాలు అమ్ముతున్నారూ అని మండిపడ్డారు. విద్యాశాఖ నిబంధనల ప్రకారం పాఠశాలల్లో ఎలాంటి వ్యాపార లావాదేవీలు జరపకూడదని స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ, యాజమాన్యాలు లాభార్జనే ధ్యేయంగా విచ్చలవిడిగా వ్యవహరిస్తునారు అని ఆవేదన వ్యక్తం చేశారు. బయట మార్కెట్ ధరల కంటే రెండు, మూడు రెట్లు అధిక ధరలకు పుస్తకాలు, దుస్తులు, షూస్ వంటివి పాఠశాలల్లోనే విక్రయిస్తూ సామాన్య, మధ్యతరగతి తల్లిదండ్రుల రక్తాన్ని పిండుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యాలు నిర్దేశించిన చోటే కొనాలని, లేదంటే విద్యార్థులపై

మానసిక ఒత్తిడి తెస్తున్నారని, దీనివల్ల తల్లిదండ్రులు వేలాది రూపాయలు అప్పులు చేయాల్సి వస్తోందని తెలిపారు. విద్యాసంస్థలు విజ్ఞాన కేంద్రాలుగా ఉండాలి కానీ, ఇలా దోపిడీ కేంద్రాలుగా మారడం సిగ్గుచేటన్నారు. మండల విద్యాశాఖాధికారి తక్షణమే స్పందించి ధర్మవరం పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలపై ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ కమిటీలతో తనిఖీలు చేయించాలని, నిబంధనలు ఉల్లంఘించిన స్కూళ్ల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులు, తల్లిదండ్రులను సమీకరించి విద్యాశాఖ కార్యాలయాల ఎదుట పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్యూ నాయకులు,పాల్గొన్నారు.

మహిళలకు 33% సీట్ల కేటాయింపు నిర్ణయం చారిత్రాత్మకం

-- సుగవాసి ప్రసాద్ బాబు

- అన్న ఎన్టీఆర్ నుండి లోకేష్ వరకు... మహిళా సాధికారతే టీడీపీ లక్ష్యం
-- సుగవాసి ప్రసాద్ బాబు"

అన్నమయ్య జిల్లా బ్యూరో మనసులో మాట మే 29
మదనపల్లి పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు గారు, స్థానిక ఎమ్మెల్యే షాజహాన్ బాషా గారు, రాష్ట్ర టీడీపీ నాయకురాలు పర్వీన్ తాజ్ గారు, జిల్లా ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్ గారు, మహిళా నాయకురాళ్లు, మహిళామణులతో కలిసి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారు మరియు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ గార్ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. నిన్న జరిగిన మహానాడులో నారా లోకేష్ గారు 2029 సార్వత్రిక ఎన్నికల్లో మహిళలకు 33 శాతం సీట్లు కేటాయించే ప్రతిపాదనను ప్రవేశపెట్టి ఆమోదింపజేయడం పట్ల మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సుగవాసి ప్రసాద్ బాబు గారు మాట్లాడుతూ, మహిళా సాధికారతకు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచే కట్టుబడి ఉందన్నారు. 1982లో పార్టీ స్థాపించిన అనంతరం అన్న నందమూరి తారక రామారావు గారు మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు కల్పించి వారి అభ్యున్నతికి మార్గం సుగమం చేశారని తెలిపారు. అనంతరం 1995 లో

ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నారా చంద్రబాబు నాయుడు గారు డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి స్వయం సమృద్ధి సాధించేలా చేశారని కొనియాడారు. ప్రస్తుతం నారా లోకేష్ గారు మహిళలకు రాజకీయ అవకాశాలు పెంచే దిశగా 33 శాతం సీట్ల కేటాయింపు నిర్ణయం తీసుకోవడం మహిళా సాధికారతలో మరో మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. మహిళల సంక్షేమం, అభివృద్ధి, రాజకీయ ప్రాధాన్యత కోసం నిరంతరం కృషి చేస్తున్న పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు మరియు పెద్ద సంఖ్యలో మహిళామణులు పాల్గొన్నారు.

ఉచిత యోగ సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమం జయప్రదం చేయండి..

ధర్మవరం యోగా అసోసియేషన్ అధ్యక్షులు గాజుల సోమేశ్వర్ రెడ్డి.

ధర్మవరం మే మనసులో (మాట) ఉచిత యోగ సమ్మర్ శిబిరము ముగింపు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ధర్మవరం యోగా అసోసియేషన్ అధ్యక్షులు గాజుల సోమేశ్వర్ రెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూపట్టణం లోని సాంస్కృతిక మండలి, యశోద కిడ్స్ కాన్సెప్ట్ స్కూల్, శివానగర్ మునిసిపల్ పాఠశాల నందు మూడు ఉచిత యోగ సమ్మర్ క్యాంప్ కేంద్రాలలో విద్యార్థులు నెలరోజులుగా యోగ శిక్షణ పొందారని, మే 31వ తేదీ సాయంత్రం 5.30 నిమిషాలకు సాంస్కృతిక మండలి నందు ఉచిత యోగ సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు . కనుక శిక్షణ పొందిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు వచ్చి కార్యక్రమం జయప్రదం చేయవలసినదిగా వారు కోరారు.

భూ సేకరణ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

రైతుల అభ్యంతరాలు, సూచనలను సమగ్రంగా పరిశీలించాలి
: జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ

అన్నమయ్య జిల్లా బ్యూరో మనసులో మాట , మే 29:
శనివారం వాల్మీకిపురం తాసిల్దార్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ అధ్యక్షతన వాల్మీకిపురం మండలం చింతపర్తి గ్రామానికి సంబంధించిన ఎన్‌హెచ్ఏఐ-71 ప్రాజెక్టు భూ సేకరణ అంశంపై అవార్డు ఎంక్వైరీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భూ స్వాధీనం ప్రక్రియకు సంబంధించిన వివరాలు, భూ యజమానుల అభ్యంతరాలు, పరిహారం చెల్లింపులు తదితర అంశాలను సంబంధిత అధికారులతో కలిసి జేసి సమీక్షించారు. భూ యజమానులకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం పారదర్శకంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రాజెక్టు పరిధిలో భూములు కోల్పోతున్న రైతుల సమస్యలను సానుభూతితో పరిశీలించి, వారి అభిప్రాయాలు, అభ్యంతరాలను నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. భూ స్వాధీనం ప్రక్రియలో ఎటువంటి సందేహాలు లేకుండా సంబంధిత రైతులకు పూర్తి వివరాలు తెలియజేయాలని సూచించారు. అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని, అదే సమయంలో రైతుల హక్కులు కాపాడబడేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత రెవెన్యూ అధికారులు, ఎన్‌హెచ్ఏఐ ప్రతినిధులు మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

పుస్తకాల పేరుతో వేల రూపాయల వ్యాపారమా.ప్రైవేట్ పాఠశాలల దోపిడీపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి

: ఏఐఎస్యూ జిల్లా అధ్యక్షుడు కనుమ దామోదర్

ధర్మవరం మే 29 (మనసులో మాట) పట్టణంలోని పలు ప్రైవేట్ పాఠశాలలు పుస్తకాల పేరుతో వేల రూపాయలు వ్యాపారం చేస్తున్నాయని ఆ ప్రైవేట్ పాఠశాలల దోపిడీపై విద్యాశాఖ అధికారులు వెనివెంటనే చర్యలు తీసుకోవాలని ఏఐఎస్యూ జిల్లా అధ్యక్షుడు కనుమ దామోదర్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని విద్యాశాఖ అధికారి కార్యాలయంలో వారు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలోని పలు ప్రైవేట్ పాఠశాలలు పుస్తకాల పేరుతో వేల రూపాయలు వసూలు చేస్తున్నారు ఒకటవ తరగతికి 5,000 నుంచి 10,000 వేల రూపాయల వరకు పుస్తకాలు విక్రయిస్తున్నారని తెలిపారు. నిబంధనల ప్రకారం విద్యాసంస్థల పేరుతో ముద్రించిన పుస్తకాలు అమ్మకూడదని ఉన్నప్పటికీ ఆ నిబంధనలను తుంగలో తొక్కుతూ ఒక రూములలో డంపు చేసుకొని వేల రూపాయలకు పుస్తకాలు అమ్ముతున్నారూ అని మండిపడ్డారు. విద్యాశాఖ నిబంధనల ప్రకారం పాఠశాలల్లో ఎలాంటి వ్యాపార లావాదేవీలు జరపకూడదని స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ, యాజమాన్యాలు లాభార్జనే ధ్యేయంగా విచ్చలవిడిగా వ్యవహరిస్తునారు అని ఆవేదన వ్యక్తం చేశారు. బయట మార్కెట్ ధరల కంటే రెండు, మూడు రెట్లు అధిక ధరలకు పుస్తకాలు, దుస్తులు, షూస్ వంటివి పాఠశాలల్లోనే విక్రయిస్తూ సామాన్య, మధ్యతరగతి తల్లిదండ్రుల రక్తాన్ని పిండుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యాలు నిర్దేశించిన చోటే కొనాలని, లేదంటే విద్యార్థులపై మానసిక ఒత్తిడి తెస్తున్నారని, దీనివల్ల తల్లిదండ్రులు వేలాది రూపాయలు అప్పులు చేయాల్సి వస్తోందని తెలిపారు. విద్యాసంస్థలు విజ్ఞాన కేంద్రాలుగా ఉండాలి కానీ, ఇలా దోపిడీ కేంద్రాలుగా మారడం సిగ్గుచేటన్నారు. మండల విద్యాశాఖాధికారి తక్షణమే స్పందించి ధర్మవరం పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలపై ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ కమిటీలతో తనిఖీలు చేయించాలని, నిబంధనలు ఉల్లంఘించిన స్కూళ్ల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులు, తల్లిదండ్రులను సమీకరించి విద్యాశాఖ కార్యాలయాల ఎదుట పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్యూ నాయకులు,పాల్గొన్నారు.

మల్లూరు అమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన హరితమ్మ

భారతం కార్యక్రమానికి రూ.1.50 లక్షల విరాళం అందజేత

రాయచోటి మనసులో మాట మే 29 చిన్నమండెం మండలం మల్లూరు గ్రామంలో వెలసిన మల్లూరు అమ్మ దేవస్థానాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన ఉ క్రీడాశాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి సతీమణి హరితమ్మ గారు దర్శించుకొని లిప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆమెకు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.అనంతరం అక్కడ జరుగుతున్న మహాభారతం కార్యక్రమానికి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.1,50,000 విరాళాన్ని నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు హరితమ్మ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఒక నెల ఒక గ్రామం 14 సమస్యలు..

9 సమస్యల పరిష్కారం.. తహసిల్దార్ శిరీష

వెంకటగిరి 29 (మనసులోని మాట): రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒక నెల ఒక గ్రామం నాలుగు రోజులు కార్యక్రమం లో భాగంగా వెంకటగిరి మండలం సిద్దవరంలో శుక్రవారం తో పూర్తయింది. ఈ సందర్భంగా తహసీల్దార్ శిరీష మాట్లాడుతూ సిద్దవరం గ్రామంలో ప్రజలు 14 సమస్యలను మా దృష్టికి తీసుకొచ్చారని అందులో 9 సమస్యలు రెవెన్యూ శాఖకు సంబంధించినవి పరిష్కరించి కలిగామని మిగిలిన ఐదు సమస్యలు పంచాయతీరాజ్ శాఖ సంబంధించిన సిమెంట్ రోడ్లు డ్రైనేజీలు, ఆర్డబ్ల్యూఎస్ శాఖకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని ఆ శాఖ సంబంధిత అధికారులు పరిష్కరిస్తారని తెలిపారు. రామాలయానికి బడికి సంబంధించిన గ్రామ కంఠం భూమి ఆక్రమణదారుడు కోర్టు ఆశ్రయించిన వల్లన కోర్టులో ఆ భూమిపై ఇచ్చే స్టేటస్కోని బట్టి తర్వాత స్థలం కేటాయింపు పై చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గుణశేఖర్ రెడ్డి, వీఆర్వో గురుమూర్తి, పంచాయతీ సెక్రెటరీ కిరణ్, మరియు వివిధ శాఖ అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సరస్వతీ శిశు మందిర్ పాఠశాల కు కంప్యూటర్ లు బహూకరణ

గూడూరు (మనసులో మాట) మే 29: .. నెల్లూరు జిల్లా గూడూరు సంయుక్త నగర్ లో ఉన్న శ్రీ సరస్వతీ శిశు మందిరం పాఠశాలలో శుక్రవారం 29 వ తేదీన రోటరీక్లబ్ ఆధ్వర్యంలో బత్తెన హనుమంతరావు కుమారుడు బత్తెన సనత్ కుమార్ (సన్ని) జ్ఞాపకార్థం పాఠశాలకు అవసరమైన 2 కంప్యూటర్ సిస్టమ్స్ వారి తండ్రి శ్యామల హార్డ్వేర్ అండ్ పెయింట్ అధినేత సీనియర్ రొటీరియన్ బత్తిన హనుమంతరావు సూచనలతో పాఠశాల అధ్యక్షులు మల్లెమాల మురళి రెడ్డి కి రోటరీ అధ్యక్షుడు వి వెంకటేశ్వర్లు రెడ్డి అందించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షుడు వి వెంకటేశ్వర్లు రెడ్డి , ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఫాస్ట్ అసిస్టెంట్ గవర్నర్ మరియు పాఠశాల కార్యదర్శి డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్ సీనియర్ రొటీరియన్స్ పివి కృష్ణయ్య , డాక్టర్ ఎస్ వి నాగేంద్ర ప్రసాద్ ,ఎన్ వి రత్నం , రోటేరియన్స్ కిరణ్ చక్రవర్తి డి ఆర్ డబ్ల్యు కాలేజ్ ప్రిన్సిపాల్ హనుమంతరావు మరియు ఉపాధ్యాయ ఉపాధ్యాయునులు , అలఘనాథ స్వామి దేవస్థానం చైర్మన్ బత్తిన సుధాకర్ రావు , బత్తిన హనుమంతరావు బంధువులు బత్తిన శ్రీనివాసులు , గుండాల రవి ,బుజ్జి , పవన్ , శరత్ , ద్వారక మరియు మిత్రులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

చట్టాలపై హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

- మండల మేజిస్ట్రేట్ శిరీష
- పెరియవరం ఎస్టీ కాలనీలో పౌర హక్కు దినోత్సవం

వెంకటగిరి 29 (మనసులో మాట):
ప్రతి నెల 29వ తేదీన జరిగే పౌర హక్కుల దినోత్సవం వెంకటగిరి మండలంలోని పర్యవరం ఎస్టి కాలనీ నందు వెంకటగిరి మండల తహసిల్దార్ మరియు మేజిస్ట్రేట్ శిరీష శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా యానాదుల కాలనీ వాసులను ఉద్దేశించి మండల తహసిల్దార్ మాట్లాడుతూ ప్రజలందరూ భారత రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాలను, హక్కులను తెలుసుకోవాలని వాటిపై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. భారతదేశంలో పుట్టిన ప్రతి భావి భారత పౌరుడు 18 సంవత్సరాలు నిండిన వారు ఓటు హక్కును కలిగి ఉండాలి, 18 సంవత్సరాలు పూర్తి కాగానే బాలబాలికలు విధిగా మీ ప్రాంతంలోని బిఎల్ఓకు మీ వివరాలను తెలియజేసి ఓటు హక్కును పొందాలి. బాల్యవివాహాలను అరికట్టడానికి మన వంతు కృషి చేయాలన్నారు. మండల ప్రజాపరిషత్ అధికారి గుణశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కాలనీలో తాగునీరు, పరిసరాల సుభ్రత ప్రతి ఒక్కరు జాగ్రత్త తీసుకోవాలని మీ ప్రాంతంలో ఏవైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కాలనీలో 14 సంవత్సరాలు లోపు పిల్లలు బడికి వెళ్లి చదువుకోవాలని, చిన్న వయసులోనే చదువుకోకుండా డ్రాప్స్ గా ఉంటే వారి తల్లిదండ్రులు విధిగా పాఠశాలలో చేర్పించాలని ప్రభుత్వం వారి పట్ల అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని పేర్కొన్నారు. కాలనీ వాసులు వారి నివాసాలు ప్రాంతంలో కొంతమంది వ్యక్తులు రోడ్డు పక్కనేమద్యం సేవించి కట్ నుంచి వచ్చే వారిని భయభ్రాంతులకు గురిచేస్తారని అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఫిర్యాదు పై స్పందించిన అధికారులు పోలీస్ శాఖకు తెలియజేసి ఈ ప్రాంతంలో తగిన చర్యలు తీసుకుంటామని కాలనీవాసులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏ ఇ భూపతి, మండల విద్యాశాఖ అధికారి, గ్రామస్తులు పాల్గొన్నారు.

నెల్లూరు, కడప జిల్లాల్లో దెబ్బతిన్న లైన్లు, స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు

- యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులు
-ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్ లోతేటి వెల్లడి

తిరుపతి ప్రతినిధి (మనస్సులో మాట)మే 29 ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలోని నెల్లూరు, కడప జిల్లాల్లో గురువారం రాత్రి బలమైన గాలి, వర్షం కారణంగా పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందని ఆ సంస్థ చైర్మన్ ఉ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కడప జిల్లాలోని కొండాపురం, మైదుకూరు, మైలవరం, జమ్మ లమ డుగు, ప్రొద్దుటూరు గ్రామీణ, దువ్వూరు, రాజుపాలెం, చాపాడు మండలాల్లోని 28 గ్రామాల్లోనూ, నెల్లూరు జిల్లాలోని కావలి గ్రామీణ, కొండాపురం, కోవూరు, ముత్తుకూరు, జలదంకి, దగదర్తి, అల్లూరు మండలాల్లోని 15 గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందని తెలియజేశారు. బలమైన గాలి, వర్షం కారణంగా ఈ రెండు జిల్లాల్లో 26 ఫీడర్లు, 114 కి.మీ. మేరకు విద్యుత్ లైన్లు, 213 స్తంభాలు, 131 ట్రాన్స్ఫార్మర్లు దెబ్బతిన్నాయన్నారు. తద్వారా ఈ రెండు జిల్లాల్లో 19 మండలాలల్లోని 35 గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడగా, ఆయా సర్కిళ్ల సూపరింటెండింగ్ ఇంజనీర్ల పర్యవేక్షణలో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది శుక్రవారం మధ్యాహ్నానికి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించినట్లు తెలిపారు.

పదవీ విరమణ

వెంకటగిరి 29(మనసులో మాట): వెంకటగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నాలుగో తరగతి ఉద్యోగి బుజ్జన్న పదవి విరమణ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ పదవి విరమణ కార్యక్రమంలో మండల ప్రజాపరిషత్ అధికారి గుణశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మండల పరిషత్ కార్యాలయంలో ఎంతో కాలంగా నాలుగో తరగతి ఉద్యోగి(అటెండర్)గా విదులు నిర్వర్తించిన బుజ్జన్న ఎంతో ఓర్పు గా బాధ్యతాయుతంగా తన పనులను సక్రముగా నిర్వర్తించి కార్యాలయానికి సకాలంలో వచ్చేవారిని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులుగా మనం మన విధి నిర్వహణను సక్రమంగా నిర్వర్తించినప్పుడే ప్రజల్లో మనపై నమ్మకం ఏర్పడుతుందని మన ఉద్యోగరీత్యా ఏ పని చేసినా జవాబితనం ఉండాలని మనం చేసేది సేవ కాదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా చేరి ప్రభుత్వం నుండి జీత భత్యాలను తీసుకుంటూ ప్రజలకు సేవకులుగా పని చేయాలని ఇది ప్రతి ఉద్యోగి పాటించాలని ప్రభుత్వ కార్యాలయాల పని సమయాలను గుర్తించి మన విధులను నిర్వర్తించాలని పేర్కొన్నారు. ఎంతకాలం మనతో కలిసి ఈ కార్యాలయంలో పనిచేసిన బుజ్జన్నకు ఆ దేవుడు ఆయురారోగ్యాలు, ప్రశాంత జీవితాన్ని ఇవ్వాలని కోరారు. ఈ పదవి విరమణ కార్యక్రమంలో మండల ఎంపీపీ తమ్మిరెడ్డి తనుజా శివారెడ్డి, డిప్యూటీ ఎం డి ఓ, ఎంఈఓ, మండల సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

దర్బార్ కృష్ణుడిగా గోవిందరాజస్వామి దివ్య విహారం

తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 29
తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామి ఆలయం బ్రహ్మోత్సవాల్లో ఏడవ రోజైన శుక్రవారం రాత్రి
శ్రీ గోవిందరాజస్వామివారు దర్బార్ కృష్ణుడి అలంకారంలో చంద్రప్రభ వాహనంపై భక్తులకు కనువిందు చేశారు. చంద్రబింబంలా ప్రకాశించిన వాహనంపై స్వామివారి దివ్యమంగళ రూపాన్ని దర్శించిన భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు.

ఔషధాలకు అధిపతియైన చంద్రుడు సమస్త జీవజాతికి పోషకుడిగా నిలుస్తాడు. రసస్వరూపుడైన చంద్రభగవానుడు ఔషధులను పోషించి జగత్తుకు జీవాధారంగా నిలుస్తున్నాడు. చంద్రుని కిరణాలు చల్లదనాన్ని, ప్రశాంతతను, ఆనందాన్ని ప్రసాదిస్తాయని శాస్త్రాలు పేర్కొంటున్నాయి. అందుకే స్వామివారు చంద్రప్రభ వాహనంపై విహరిస్తూ భక్తులకు ఆహ్లాదాన్ని పంచారు.మే 30న రథోత్సవం
శ్రీ గోవిందరాజస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో అత్యంత వైభవోపేతమైన రథోత్సవం మే 30న శనివారం ఉదయం 5.40 గం.లకు ఘనంగా నిర్వహించనున్నారు.
ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి శాంతి, ఏఈవో శ్రీ నారాయణ చౌదరి, సూపరింటెండెంట్ శ్రీ చిరంజీవి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ధనంజయ, అర్చకులు, అధికారులు , విశేష సంఖ్యలో భక్తులు, శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.

మనసులోమాట KANCHARLA

ఏపీలో గ్రీన్ ఎనర్జీ కారిడార్

అమరావతి, రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఏర్పాటు చేసి ఆ మేరకు విద్యుత్ నెట్ వర్క్‌ను మరింత బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. 18 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించేందుకు గ్రీన్ ఎనర్జీ కారిడార్-3లో భాగంగా సుమారు రూ. 22 వేల కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసింది. రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యుత్ శాఖపై సమీక్షించారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్ అంశం సహా విద్యుత్ సరఫరా పరిస్థితి, వచ్చే ఆరు నెలల ప్రణాళిక, పీఎం సూర్య ఘర్, పీఎం కుసుమ్, పీఎంఈ-డ్రైవ్ పథకాల పురోగతి, ఏపీఐఈసీ పాలసీ కింద ఆమోదించిన వివిధ ప్రాజెక్టుల పరిస్థితి, నెడ్‌క్యాప్ బలోపేతం, డిజిటల్ ట్విన్ గ్రిడ్ నిర్మాణం వంటి అంశాలపై చర్చించారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్‌లో భాగంగా ట్రాన్స్‌మిషన్ నెట్‌వర్క్ విస్తరించే అంశంపై ఎలాంటి చర్యలు తీసుకున్నారని సీఎం చంద్రబాబు అధికారులను అడిగారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఫేజ్-3 కింద సుమారు 18 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఈ మేరకు కొత్త ట్రాన్స్‌మిషన్ లైన్లు, పూలింగ్ స్టేషన్లను నిర్మించనున్నట్టు వెల్లడించారు. మొత్తంగా 18 గిగావాట్లల్లో సోలార్ ద్వారా ఉత్పత్తి అయ్యే 11 గిగా వాట్ల విద్యుత్ ను అలాగే పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ద్వారా ఉత్పత్తి అయ్యే సుమారు 7 గిగావాట్ల విద్యుత్ ను ప్రధాన గ్రిడ్ కు అనుసంధానించేలా చర్యలు తీసుకుంటున్నట్టు అధికారులు వివరించారు. ఈ మేరకు 2,261 కిలో మీటర్ల మేర కొత్త ట్రాన్స్ మిషన్ లైన్లు వేయనున్నట్టు వెల్లడించారు. ఈ కారిడార్లో భాగంగా 9,500 మెగా వాట్ల సామర్థ్యంతో 5 భారీ పూలింగ్ స్టేషన్లను నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్టు అధికారులు వెల్లడించారు. ముదిగుబ్బ, తలుపుల, రామాయపట్నం, పోరుమామిళ్ల, కొప్పాక ప్రాంతాల్లో పూలింగ్ స్టేషన్లను నిర్మించనున్నట్టు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ గ్రీన్ ఎనర్జీలో 160 గిగా వాట్ల ఉత్పత్తికి లక్ష్యం నిర్దేశించుకున్నామని, దానికి అనుగుణంగా నెట్ వర్క్‌ను కూడా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఏపీ గ్రీన్ ఎనర్జీ కారిడార్ పూర్తి అయితే రాష్ట్రంలో డేటా సెంటర్లకు అవసరమైన విద్యుత్ ను సరఫరా చేసేందుకు ఈ నెట్ వర్క్ బాగా ఉపకరిస్తుందని అభిప్రాయపడ్డారు. ఇక విద్యుత్ మౌళిక సదుపాయాలు పెరిగితే ఆయా రంగాల్లో పెట్టుబడులు కూడా పెద్ద ఎత్తున వస్తాయని సూచించారు. ఈ ప్రాజెక్టును మొదలు పెట్టడంతోపాటు టైమ్ బౌండ్ కార్యక్రమంగా పెట్టుకుని పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు.

పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ వంటి పథకాల అమలుపై సీఎం అధికారులతో చర్చించారు. అలాగే ప్రభుత్వ భవనాల సోలారైజేషన్ పనులు ఎంత వరకు వచ్చాయని అధికారులను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 200 మెగా వాట్ల సామర్థ్యంతో ప్రభుత్వ భవనాల సోలారైజేషన్ ప్రక్రియను మొదలు పెట్టినట్టు అధికారులు వెల్లడించారు. ప్రభుత్వ భవనాల సోలారైజేషన్ ప్రక్రియలో భాగంగా రెస్కో మోడల్ అనుసరిస్తున్నామని అధికారులు తెలిపారు. నెట్ మీటరింగ్ విధానంలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయనున్నట్టు అధికారులు తెలిపారు. పైలట్ ప్రాజెక్ట్ కింద చిత్తూరు జిల్లాలోని 78 గురుకుల పాఠశాలలు, వసతి గృహాలను ఎంపిక చేసినట్టు చెప్పారు. అలాగే నెట్ జీరో విధానంలో హెల్తీ క్యాంపస్ లను తీర్చిదిద్దేలా సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసేందుకు 2,898 హాస్టళ్లు, స్కూళ్లల్లో గుర్తించినట్టు అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. ప్రభుత్వ కార్యాలయాల్లో, స్కూళ్లలో సోలార్ వినియోగం పెరిగితే ప్రభుత్వంపై విద్యుత్ భారం తగ్గుతుందని సీఎం చెప్పారు. ఈ విషయంలో అధికారులు పూర్తిగా ఫోకస్ పెట్టాలని స్పష్టం చేశారు. పీఎం సూర్యఘర్ పథకం అమల్లో ఏపీ నాలుగో స్థానంలో ఉందని అగ్రస్థానంలో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి 1,35,821 ఇళ్లకు సోలార్ ప్యానెళ్లు అమర్చామని మిగిలిన వాటిని ఆగస్టు నెలాఖరులోగా పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఇక బీసీ వర్గాలకు రూ. 20 వేల సబ్సిడీతో 10 లక్షల ఇళ్లకు సోలార్ ప్యానెళ్లను బిగించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వీటిని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సీఎం సూచించారు. ఇక రాష్ట్రంలో ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. 131 ప్రాంతాల్లో 577 ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు సంబంధించిన ప్రక్రియను ప్రారంభించినట్టు అధికారులు వెల్లడించారు. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీకి చెందిన 'ప్రవాహ్' సంస్థ ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్ సహకారంతో, ఏపీఈపీడీసీఎల్ పరిధిలో విద్యుత్ సాంకేతిక నష్టాలను తగ్గించేలా చర్యలు తీసుకుంటున్న విధానాన్ని అధికారులు ప్రజెంట్ చేశారు. ఈ తరహాలో విద్యుత్ సరఫరా కోసం దేశంలోనే మొదటిసారిగా డిజిటల్ ట్విన్ గ్రిడ్ రూపొందిస్తున్నట్టు అధికారులు వెల్లడించారు. ఈ సమీక్షలో భాగంగా విద్యుత్ డిమాండ్ ఏ మేరకు ఉందనే విషయాన్ని అధికారులు సీఎంకు వివరించారు. జూన్ 2026 నుంచి నవంబర్ 2026 వరకు రాష్ట్రంలో గరిష్ట విద్యుత్ డిమాండ్ 12,226 మెగావాట్లకు చేరి, రోజువారీ డిమాండ్ 226 నుంచి 261 మెగా యూనిట్లు వరకు ఉండే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. మే 21న రాష్ట్రంలో అత్యధికంగా 15,016 మెగావాట్ల గరిష్ట డిమాండ్ నమోదైందని చెప్పారు. మే 27 వరకు 7,060 మెగాయూనిట్ల విద్యుత్ వినియోగం జరిగిందని అధికారులు వెల్లడించారు. 2025తో పోలిస్తే

ఏప్రిల్--మే 2026 కాలంలో గరిష్ట డిమాండ్ 14.48 శాతం నుంచి 16.77 శాతానికి విద్యుత్ వినియోగం పెరిగిందని అధికారులు చెప్పారు. రైతులకు ఆర్థికంగా లబ్ధికలిగే సీబీజీ(కంప్రెస్డ్ బయో గ్యాస్)ప్లాంట్ల ఏర్పాటును ప్రోత్సహించేలా పాలసీ చేశామని, సీబీజీ ప్లాంట్ల ఏర్పాటు విషయంలో అధికారులు చొరవ తీసుకుని త్వరితగతిత ఉత్పత్తి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

సీఎంను కలిసిన వరల్డ్ ఎకనమిక్ ఫోరం బృందం..

వరల్డ్ ఎకనమిక్ ఫోరం ప్రతినిధుల బృందం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో భేటీ అయింది. ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేసిన దేశంలోనే తొలి థీమాటిక్ సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రెవెల్యూషన్- సి4ఐఆర్ అమలు చేయాల్సిన కార్యాచరణపై ఈ బృందం చర్చించింది. సి4ఐఆర్ ఏర్పాటుపై ఏపీ ట్రాన్స్ కో-వరల్డ్ ఎకనమిక్ ఫోరంతో గతంలోనే ఒప్పందం కుదిరింది. గ్రీన్ ఎనర్జీ, ఎనర్జీ ట్రాన్సిషన్, సైబర్ రెసిలియెన్స్ వంటి రంగాలపై సి4ఐఆర్ అధ్యయనం చేయనుంది. రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో ప్రపంచ స్థాయి కేంద్రంగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సూచించారు. వివిధ రకాల విద్యుత్ ఉత్పత్తి మోడళ్లను పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి బెస్ట్ మోడల్ తయారు చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. విశాఖ డేటా సెంటర్ కారిడార్, గ్రీన్ హైడ్రోజన్ పెట్టుబడులు, పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని సి4ఐఆర్ కార్యాచరణతో అనుసంధానం చేయాలని సూచించారు. రిజల్ట్ ఓరియేంటేషనుతో సి4ఐఆర్ పని చేయాలని సీఎం ఆదేశించారు. వచ్చే దావోస్ సదస్సు నాటికి నాటికి ఏపీ సాధించిన పురోగతిని ప్రదర్శించే స్థాయికి తీసుకెళ్లాలని సి4ఐఆర్ కు సీఎం సూచించారు. ఈ సమావేశంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్, సీఎస్ సాయిప్రసాద్, విద్యుత్, ట్రాన్స్ కో, జెన్కో, డిస్కంలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

బహిరంగ మార్కెట్ ధరలపై నిరంతర సమీక్ష

ఖరీఫ్ సన్నద్ధతపై వ్యవసాయ, పౌర సరఫరాల శాఖల సమన్వయం
వరి రకాల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమాలు
బహిరంగ మార్కెట్లో ధరల స్థిరీకరణకు చర్యలు
సమీక్షలో మంత్రులు అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్, పయ్యావుల కేశవ్

అమరావతి,మే29 ప్రజలకు నిత్యావసర వస్తువులు అందుబాటు ధరల్లో లభించేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. బహిరంగ మార్కెట్‌లో ధరల మార్పులను నిత్యం సమీక్షిస్తూ, అవసరమైన చర్యలు తీసుకునేలా అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ధరల స్థిరీకరణపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రుల కమిటీ 8వ సమావేశం శుక్రవారం సచివాలయంలో జరిగింది. ఈ సమావేశంలో మంత్రుల కమిటీ సభ్యులు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ , వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ, పప్పులు, బియ్యం, వంట నూనెలు, టమోటా, ఉల్లిపాయల వంటి నిత్యావసర వస్తువుల డిమాండ్, రిటైల్ హోల్‌సేల్ మార్కెట్ ధరల పరిస్థితిపై అధికారులతో సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న యుద్ధ వాతావరణ ప్రభావంతో కొంతమేర ధరలు పెరిగినా, వాటిని నియంత్రించేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉందన్నారు. ముఖ్యంగా దేశవ్యాప్తంగా వంటనూనెల ధరలు పెరిగిన నేపథ్యంలో రాష్ట్రంలో ప్రజలకు అందుబాటు ధరల్లో లభించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఊబోయే ఖరీఫ్ సీజన్ దృష్ట్యా వ్యవసాయ , పౌర సరఫరాల శాఖలు సమన్వయంతో ముందస్తు ప్రణాళికలు రూపొందిస్తున్నాయని మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, మనోహర్ తెలిపారు. రైతులు ప్రాధాన్యత కలిగిన వరి వంగడాలను సాగు చేసేలా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. డిమాండ్ తక్కువ ఉన్న వరి రకాల సాగు వల్ల ధాన్యం కొనుగోళ్ల సమయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా 1010, పీఆర్-126 వంటి రకాలలో అధిక శాతం నూక వస్తుండటంతో వినియోగానికి అనుకూలంగా లేకపోవడం వల్ల రైతులు నష్టపోతున్నారని వివరించారు. ఈ అంశంపై క్షేత్రస్థాయిలో రైతులకు పూర్తి అవగాహన కల్పించేలా యంత్రాంగానికి సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. వచ్చే మూడు నెలల్లో ధరలను అదుపులో ఉంచేందుకు అవసరమైన ముందస్తు చర్యలపై అధికారులకు

స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చామని, మార్కెట్ పరిస్థితులను ఎప్పటికప్పుడు విశ్లేషిస్తూ సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలగకుండా కూటమి ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని మంత్రులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్స్-అఫీషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్, పౌర సరఫరాల కమిషనర్ కె. కన్నా బాబు, పౌరసరఫరాల కార్పొరేషన్ ఎండీ ఎస్. డిల్లీ రావు, ఆయిల్ ఫెడ్ ఎండీ బాలాజీ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

--

నాగేశ్వర్‌పై పెట్టిన కేసులు ఎత్తేయాలి

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ డిమాండ్

విశాఖపట్నం,మే29: ప్రముఖ రాజకీయ, సామాజిక విశ్లేషకులు ప్రొఫెసర్ కె.నాగేశ్వర్ పై పెట్టిన కేసులు ఎత్తివేయాలని, వాక్ స్వాతంత్ర్యాన్ని కాపాడాలని కోరుతూ. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యూజెఎఫ్) విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద శుక్రవారం నిరసన తెలిపారు. మీడియా స్వేచ్ఛను హరించవద్దని నినాదాలు చేశారు. తొలుత గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పి.నారాయణ కార్యవర్గ సభ్యులు కె.అప్పలనాయుడు మాట్లాడుతూ ప్రొఫెసర్ నాగేశ్వర్ అనేక అంశాలపై విశ్లేషణలు చేస్తూ ఉంటారని, ఇటీవల ఆయన చేసిన ఓ వ్యాఖ్యను ఆధారంగా చేసుకుని ఆయనను కొందరు వ్యక్తిత్వ హననానికి పాల్పడడం శోచనీయమన్నారు. ఆయనపై సోషల్ మీడియాలో అసభ్యకర, పోస్టులు పెట్టడం మానుకోవాలని కోరారు. రాజ్యాంగం కల్పించిన వాక్ స్వాతంత్ర్య హక్కును కాలరాసే అధికారం ఎవరికీ లేదన్నారు. ప్రొఫెసర్ కె.నాగేశ్వర్ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకున్నట్టు ప్రకటించినప్పటికీ ఆయనపై బెదిరింపులకు దిగడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు ఎన్.మధు, మదన్, ఈశ్వరరావు, రవిశంకర్, కె.రాజేష్, సతీష్, వరప్రసాద్, భాగ్యరాజ్, శివరామకృష్ణ, చిన్నా, సంతోష్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ఫోటోగ్రాఫర్ శ్రీనివాసరెడ్డికి ఆస్ట్రేలియా పురస్కారం

అమరావతి,మే29 ప్రముఖ ఫోటోగ్రాఫర్ టి. శ్రీనివాస రెడ్డి ఆస్ట్రేలియాకు చెందిన ప్రతిష్టాత్మక 'ఆస్ట్రేలియన్ ఫోటోగ్రాఫిక్ సొసైటీ' అత్యున్నత పురస్కారం గౌరవాన్ని కైవసం చేసుకున్నారు. 2026 సంవత్సరానికి గాను ప్రపంచవ్యాప్తంగా ఈ అరుదైన గుర్తింపును ఆయన దక్కించుకున్నారు. ఇద్దరు కళాకారులు పోటీపడగా ఆయనకు ఈ అవార్డు దక్కింది. ఫోటోగ్రఫీ రంగంలో ఆయన సాధించిన విజయాలకు ఈ పురస్కారం మరింత గుర్తింపునిచ్చింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫోటోగ్రాఫిక్ సొసైటీతో తనకు దాదాపు రెండు దశాబ్దాల సుదీర్ఘ అనుబంధం ఉందని అన్నారు. గతంలో తన ప్రతిభను గుర్తిస్తూ 2016లో ఆ సొసైటీ ప్రతిష్టాత్మక 'ఏపీఎస్ ఫెలోషిప్' గౌరవాన్ని అందించిందని తెలిపారు. ఆ గౌరవం దక్కిన పదేళ్ల తర్వాత, ఇప్పుడు అంతకంటే అత్యున్నతమైన 'మాస్టర్' స్థాయిని అందుకున్నట్లు వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయిలో లభించిన ఈ గౌరవం తన బాధ్యతను మరింత పెంచిందని, తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే అంతర్జాతీయ వేదికలపై
ఎన్నో ప్రతిష్టాత్మక గౌరవాలను సొంతం చేసుకున్న ఆయన తాజా పురస్కారంతో తెలుగువారందరికీ గర్వకారణంగా నిలిచారు.

పెద్దాపురంలో భారీ ఆన్‌లైన్ మోసం

కాకినాడ,మే29 పెద్దాపురంలో భారీ ఆన్‌లైన్ మోసం వెలుగులోకి వచ్చింది. స్టాక్ మార్కెట్ పెట్టుబడుల పేరుతో సైబర్ కేటుగాడు ఒక దంపతుల నుంచి రూ. 85 లక్షలు స్వాహా చేసిన ఘటన కలకలం రేపింది. పెద్దాపురం వర్జుల వారి వీధికి చెందిన సురే వేణు దంపతులను సైబర్ కేటుగాడు లక్షల్లో మోసం చేశాడు. తాను ఆనంద్ రాఠీ షేర్ అండ్ స్టాక్ బ్రోకర్స్ లిమిటెడ్ మేనేజర్ అని నమ్మబలికి, 3 నెలల్లో 300 శాతం లాభాలు ఇస్తామని వాట్సాప్ సందేశాలతో వల వేసాడు. ఆ కేటుగాడి మాటలు నమ్మిన వేణు, ఆయన భార్య మహాలక్ష్మి వాట్సాప్ గ్రూప్‌లో చేరారు. యూజర్ ఐడి 4673 ద్వారా విడతల వారీగా మొత్తం రూ. 85 లక్షలు డిపాజిట్ చేశారు. ర్వాత డబ్బు విత్‌డ్రా చేసుకునేందుకు ప్రయత్నించగా అకౌంట్ బ్లాక్ అయినట్లు బాధితులు తెలిపారు. అనంతరం నిందితుడు స్పందించకపోవడంతో అనుమానం కలిగిందన్నారు.

ప్రభుత్వ భవనాలపై సోలార్ ప్యానెల్ల ఏర్పాటు

2,898 హాస్టళ్లు, స్కూళ్లలో నెట్ జీరో విధానంలో సోలారైజేషన్

నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా పీఎం సూర్యఘర్ అమలు

18 గిగావాట్లను ప్రధాన గ్రిడ్‌కు కనెక్ట్

సుమారు రూ.22 వేలకోట్లతో ప్రతిపాదనలు

విద్యుత్ శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి,మే29:రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఏర్పాటు చేసి.. ఆ మేరకు విద్యుత్ నెట్ వర్క్‌ను మరింత బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. 18 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించేందుకు గ్రీన్ ఎనర్జీ కారిడార్-3లో భాగంగా సుమారు రూ. 22 వేల కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసింది. రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యుత్ శాఖపై సమీక్షించారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్ అంశం సహా విద్యుత్ సరఫరా పరిస్థితి, వచ్చే ఆరు నెలల ప్రణాళిక, పీఎం సూర్య ఘర్, పీఎం కుసుమ్, పీఎంఈ-డ్రైవ్ పథకాల పురోగతి, ఏపీఐఈసీ పాలసీ కింద ఆమోదించిన వివిధ ప్రాజెక్టుల పరిస్థితి, నెడ్‌క్యాప్ బలోపేతం, డిజిటల్ ట్విన్ గ్రిడ్ నిర్మాణం వంటి అంశాలపై చర్చించారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్‌లో భాగంగా ట్రాన్స్‌మిషన్ నెట్‌వర్క్ విస్తరించే అంశంపై ఎలాంటి చర్యలు తీసుకున్నారని సీఎం చంద్రబాబు అధికారులను అడిగారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఫేజ్-3 కింద సుమారు 18 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఈ మేరకు కొత్త ట్రాన్స్‌మిషన్ లైన్లు, పూలింగ్ స్టేషన్లను నిర్మించనున్నట్టు వెల్లడించారు. మొత్తంగా 18 గిగావాట్లల్లో సోలార్ ద్వారా ఉత్పత్తి అయ్యే 11 గిగా వాట్ల విద్యుత్ ను అలాగే పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ద్వారా ఉత్పత్తి అయ్యే సుమారు 7 గిగావాట్ల విద్యుత్ ను ప్రధాన గ్రిడ్ కు అనుసంధానించేలా చర్యలు తీసుకుంటున్నట్టు అధికారులు వివరించారు. ఈ మేరకు 2,261 కిలో మీటర్ల మేర కొత్త ట్రాన్స్ మిషన్ లైన్లు వేయనున్నట్టు వెల్లడించారు. ఈ కారిడార్లో భాగంగా 9,500 మెగా వాట్ల సామర్థ్యంతో 5 భారీ పూలింగ్ స్టేషన్లను నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్టు అధికారులు వెల్లడించారు. ముదిగుబ్బ, తలుపుల, రామాయపట్నం, పోరుమామిళ్ల, కొప్పాక ప్రాంతాల్లో పూలింగ్ స్టేషన్లను నిర్మించనున్నట్టు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ గ్రీన్ ఎనర్జీలో 160 గిగా వాట్ల ఉత్పత్తికి లక్ష్యం నిర్దేశిరచుకున్నామని.. దానికి అనుగుణంగా నెట్ వర్క్‌ను కూడా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఏపీ గ్రీన్ ఎనర్జీ కారిడార్ పూర్తి అయితే.. రాష్ట్రంలో డేటా సెంటర్లకు అవసరమైన విద్యుత్ ను సరఫరా చేసేందుకు ఈ నెట్ వర్క్ బాగా ఉపకరిస్తుందని అభిప్రాయపడ్డారు. ఇక విద్యుత్ మౌళిక సదుపాయాలు పెరిగితే.. ఆయా రంగాల్లో పెట్టుబడులు కూడా పెద్ద ఎత్తున వస్తాయని సూచించారు.

కాలుష్య రహితంగా గోదావరి పుష్కరాలు

కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి

స్వచ్ఛ గోదావరిపై జూన్ 25 నాటికి పూర్తిస్థాయి నివేదిక

అధికారులను ఆదేశించిన డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

అమరావతి,మే29 'స్వచ్ఛ గోదావరి- పవిత్ర పుష్కరాల' నేపథ్యంలో అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. కాలుష్యరహిత గోదావరి పుష్కరాల నిర్వహణకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. నదిలోకి పారిశ్రామిక వ్యర్థాలు, మురుగు నీరు చేరకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. దీని కోసం జూన్ 25 లోపు పూర్తి స్థాయి నివేదికతో 'స్వచ్ఛ గోదావరి' ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను పవన్ ఆదేశించారు. గోదావరి పుష్కరాల నేపథ్యంలో ఆరు జిల్లాల పరిధిలో 262 పుష్కర పంచాయతీలను గుర్తించారు. వీటిని మురుగురహిత పంచాయతీలుగా తీర్చిదిద్దాలని, మురుగునీరు నేరుగా గోదావరిలో కలవకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. మురుగు నీటి నిర్వహణ, పారిశ్రామిక వ్యర్థాల కాలుష్యంపై పర్యవేక్షణ కోసం ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. పరిశ్రమల వ్యర్థాలు నదిలో కలవకుండా కాలుష్య నియంత్రణ మండలి అధికారులు కఠినంగా వ్యవహరించాలని, మురుగు నీటిని శుద్ధి చేశాకే నదిలోకి వదలాలని పవన్ స్పష్టం చేశారు. మున్సిపాలిటీ సామర్థ్యానికి తగిన విధంగా మురుగు శుద్ధి ప్లాంట్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. పీసీబీ మంజూరు చేసిన రూ.100 కోట్ల నుంచి కూడా నిధుల వినియోగించాలని డిప్యూటీ సిఎం ఆదేశించారు. రోజువారీ 104 మిలియన్ లీటర్ల మురుగు నీరు జీవనదిని కలుషితం చేస్తోందన్నారు. ఇందులో గ్రామీణ ప్రాంతాల నుంచి 8.38 మిలియన్ లీటర్ల మురుగు నీరు గోదావరిలో కలుస్తోందని పేర్కొన్నారు. పారిశ్రామిక వ్యర్థాల్లో ఆంధ్ర పేపర్ మిల్లు వెదజల్లే రోజువారీ కాలుష్యమే 32 మిలియన్ లీటర్లు ఉంటుందన్నారు. నిత్యం గోదావరిలో కలిసే 13.24 మిలియన్ లీటర్ల ఆక్వా కాలుష్యం వీటికి అదనమని పేర్కొన్నారు. పారిశ్రామిక కాలుష్య నివారణకు నిరంతర తనిఖీలు చేయాలని సూచించారు. ఆర్టీజీఎస్ తరహా కంట్రోల్ రూం ద్వారా నిరంతరం ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. పర్యావరణ పరిరక్షణ టాస్క్ ఫోర్స్‌కి కంట్రోల్ రూం నిర్వహణ బాధ్యతలను అప్పగించారు.

నీట్ పేపర్ లీకేజీ దోషులను వదలం

వారిని కఠినంగా శిక్షించి తీరుతాం

విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్

న్యూఢిల్లీ,మే29 నీట్ యూజీ పేపర్ లీక్ వ్యవహారంపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. నీట్ యూజీ ఎగ్జామ్‌లో అవకతవకలు జరిగాయని.. ప్రశ్నపత్రం నిజంగానే లీక్ అయిందని అంగీకరించారు. పేపర్ లీక్‌లో ప్రమేయం ఉన్న వారెవరినీ వదిలిపెట్టబోమని హెచ్చరించారు. నీట్ పేపర్ లీక్‌కు సంబంధించిన అన్ని కేసులను ఫాస్ట్-ట్రాక్ కోర్టులలో విచారిస్తామని.. తద్వారా నిందితులకు త్వరితగతిన కఠిన శిక్ష పడేలా చూస్తామని పేర్కొన్నారు.నీట్ యూజీ పరీక్ష నిర్వహణలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఫెయిల్ అయ్యిందన్నారు. శుక్రవారం కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఓ నేషనల్ మీడియా టీవీ ఛానెల్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ..నీట్ యూజీ పేపర్ లీక్ అయిందని అంగీకరిస్తున్నాను. ఎన్‌టీఏ విఫలమైంది. ఈ విషయాన్ని నేను ఒప్పుకుంటున్నానని పేర్కొన్నారు. వైద్య ప్రవేశ పరీక్ష సమగ్రతను దెబ్బతీస్తున్న విద్యా మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవడానికి మోడీ సర్కార్ కట్టుబడి ఉందని అన్నారు. పేపర్ లీకేజీలో పాలుపంచుకున్న వ్యవస్థీకృత నెట్‌వర్క్‌లపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుంటుందని విద్యార్థులకు, తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. సీబీఎస్ఈ 12వ తరగతి పరీక్ష ఫలితాల్లో నెలకొన్న గందరగోళంపైన కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్పందించారు. సీబీఎస్ఈ మూల్యాంకన వ్యవస్థలో ఓఎస్ఎంకు సంబంధించిన సాంకేతిక సమస్యలతో సహా పలు సమస్యలు ఉన్నాయని అంగీకరించిన ఆయన.. వాటిని ప్రస్తుతం ఐఐటీ నిపుణుల సహాయంతో పరిష్కరిస్తున్నారని తెలిపారు. సీబీఎస్ఈ ఉపయోగించే పేమెంట్ గేట్‌వే విదేశీ హ్యాకర్ల నుంచి జరిగిన సైబర్‌దాడికి గురైందని హాట్ కామెంట్స్ చేశారు. ఈ సమస్యను పరిష్కరించి, వ్యవస్థను బలోపేతం చేయడంలో సీబీఐ సైబర్ బృందం సీబీఎస్ఈకి సహకరిస్తోందని తెలిపారు.11 లక్షలకు పైగా విద్యార్థులు ఇప్పటికే తమ జవాబు పత్రాల కాపీలను పొందగా.. నాలుగు లక్షలకు పైగా అభ్యర్థులు పునఃమూల్యాంకనం కోసం దరఖాస్తు చేసుకున్నారని వెల్లడించారు. ప్రతి ఫిర్యాదును పరిష్కరిస్తామని.. పక్రియను మెరుగుపరచడానికి అవసరమైన దిద్దుబాటు చర్యలు తీసుకుంటామని విద్యార్థులకు, తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు.

2న వీఈఆర్‌పై సీఎం సమీక్ష

విశాఖపట్నం, మే 29 విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ (వీఈఆర్)పై వచ్చే నెల రెండో తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమీక్షించనున్న నేపథ్యంలో దానికి సంబంధించిన సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ అభిషిక్త్ కిశోర్ అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వీఈఆర్‌లో 49 ప్రాజెక్టులు ఉన్నాయన్నారు. ప్రణాళిక తయారీలో వీఎంఆర్‌డీఏ నోడల్ ఏజెన్సీగా ఉన్నందున జీవీఎంసీ, పర్యాటకం, ఇతర శాఖలతో సమన్వయం చేసుకోవాలని మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్‌భరత్‌కు సూచించారు. ఇందులో భాగమైన బే సిటీ ప్రణాళికను కూడా వేగవంతం చేయాలన్నారు. అవసరమైన భూములను కూడా ఎంపిక చేయాలన్నారు. అడ్వంచర్ థీమ్ పార్క్, ఐటీ, డేటా సెంటర్లు, రహదారుల అనుసంధానం, మౌలిక వసతులు, లేఅవుట్లలో సదుపాయాలు, విమానాశ్రయం కనెక్టివిటీ వంటి అంశాలపై సమగ్ర ప్రణాళిక తయారు చేయాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ విద్యాధరి, ఆర్డీఓ సంగీత్ మాధుర్, వీఎంఆర్‌డీఏ, జీవీఎంసీ, పర్యాటకం, పరిశ్రమల శాఖాధికారులు పాల్గొన్నారు.

జీవీఎంసీ పరిధిలో వార్డుల పునర్విభజనపై హైకోర్టు శుక్రవారం స్టే విధించింది. కోర్టు సెలవులు ముగిసేంత వరకు ఆ ప్రక్రియను నిలుపుదల చేయాలని ఆదేశించింది. రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేషన్లు, మునిసిపాలిటీలు, నగర పంచాయతీల్లో వార్డుల సంఖ్యను 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకుని పెంచాలని ప్రభుత్వం ఏప్రిల్ 29న షెడ్యూల్ జారీచేసింది. నగర జనాభా 15 లక్షల కంటే ఎక్కువ ఉంటే వార్డుల సంఖ్యను 120కి పెంచాలని స్పష్టం చేయడంతో జీవీఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు ప్రస్తుతం ఉన్న 98 వార్డులను ఆ మేరకు పునర్విభజన చేస్తూ ప్రక్రియను పూర్తిచేశారు. ఒక్కో వార్డులో సగటున 18,540 మంది ఉండేలా విభజించారు. వార్డుల సరిహద్దులతో కూడిన ముసాయిదాను పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్ ఈనెల 18న ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల చేశారు. వార్డుల పునర్విభజనపై ప్రజల నుంచి దాదాపు 2,240 అభ్యంతరాలు వచ్చాయి. వాటిలో 1,900 వార్డుల సంఖ్యను 150కి పెంచాలని కోరుతూ వచ్చినవే కాగా...అందులో 1,843 ఒక్క తూర్పు జోన్ పరిధిలో నుంచే అందడం విశేషం. ఉత్తర నియోజకవర్గం నుంచి కేవలం ముగ్గురు మాత్రమే వార్డుల సంఖ్యను 150కి పెంచాలని అధికారులను కోరారు. ప్రజల నుంచి అందిన అభ్యంతరాల్లో పరిశీలించదగిన వాటికి అనుగుణంగా వార్డుల పునర్విభజన ముసాయిదాలో జీవీఎంసీ అధికారులు మార్పులుచేర్పులు చేసి, రాష్ట్ర ప్రభుత్వానికి పంపించాల్సి ఉంది. ఈలోగా రాష్ట్రవ్యాప్తంగా పట్టణ స్థానిక సంస్థల్లో వార్డుల సంఖ్యను మరింత పెంచాలని కోరుతూ కొందరు హైకోర్టును ఆశ్రయించారు

వేస్ట్ టు ఎనర్జీ' ప్లాంట్ల విస్తరణ

కొత్తగా మరో ఆరు ప్లాంట్ల ఏర్పాటు

పురపాలక మంతం నారాయణ వెల్లడి

విజయవాడ,మే29ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపాలిటీలను డంపింగ్ యార్డుల రహితంగా మార్చేందుకు కృషి చేస్తున్నామని మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ప్రస్తుతం విశాఖపట్నం, గుంటూరులో 'వేస్ట్ టు ఎనర్జీ' ప్లాంట్లు ఉన్నాయని, కొత్తగా మరో ఆరు ప్లాంట్లను నెలకొల్పుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ లోగా 107 మున్సిపాలిటీల్లో ఉత్పత్తి అయ్యే చెత్త నిర్వహణ కోసం ఫ్రెష్ వేస్ట్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ ప్లాంట్ల ద్వారా ప్రతి రోజూ 5,385 టన్నుల చెత్తను కంపోస్ట్, బయోగ్యాస్‌గా మారుస్తామని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి, ఇబ్రహీంపట్నంలో మంత్రి నారాయణ, ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ పర్యటించారు. కొండపల్లిలో కొత్తగా నిర్మిస్తున్న ఫ్రెష్ వేస్ట్ ప్లాంట్‌ను పరిశీలించగా, ఇబ్రహీంపట్నంలో కంప్రెస్డ్ బయోగ్యాస్ ఎ÷-లాంట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. 'ఏపీ ప్రజల నుంచి గత ప్రభుత్వం చెత్త పన్ను వసూలు చేసింది. అయినా 150 లక్షల టన్నుల చెత్తను వదిలి వెళ్లిపోయింది. ఆ చెత్తను కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తొలగిస్తున్నాం. వచ్చే నెలాఖరు నాటికి అన్ని ఎ÷-లాంట్లు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తాం. ఐదు కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ల కోసం ఏపీ ప్రభుత్వం రూ.59.85 కోట్లు మంజూరు చేసింది. రాజమహేంద్రవరం, నెల్లూరు, గుంటూరు, ఒంగోలు, ఇబ్రహీంపట్నంలో నూతన సీబీజీ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నాం. విజయవాడలో ఉన్న ప్లాంట్‌ను కూటమి ప్రభుత్వం రూ.9.45 కోట్లతో ఉన్నతీకరిస్తోంది. మొత్తం ఐదు ప్లాంట్ల ప్రాసెసింగ్ సామర్థ్యం రోజుకు 125 టన్నులు. ప్రతి యూనిట్‌ను రోజుకు 25 టన్నుల సామర్థ్యంతో రూపకల్పన చేశాం. ఒక్కో నూతన ఎ÷-లాంట్‌కు రూ.12.60 కోట్ల వ్యయం అవుతుందని అంచనా. ఇందుకు కేంద్రం, రాష్ట్రం, పట్టణ స్థానిక సంస్థలు, ప్రైవేట్ డెవలపర్లు నిధులు సమకూర్చనున్నారు. పురపాలక వ్యర్థాలను స్వచ్ఛమైన శక్తిగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం. పట్టణ వ్యర్థాల నిర్వహణలో విప్లవాత్మక మార్పు తీసుకొస్తాం. సుస్థిర వ్యర్థాల నిర్వహణ, స్వచ్ఛమైన ఇంధన ఉత్పత్తి దిశగా కీలక అడుగు వేశాం. డంపింగ్ యార్డుల భారాన్ని తగ్గించేందుకు సీబీజీ ఎ÷-లాంట్లు దోహదపడతాయి. పట్టణ ఇంధన భద్రతను బలోపేతం చేసే ప్రాజెక్టుగా సీబీజీ ఎ÷-లాంట్లు ఉపయోగపడతాయి. దీర్ఘకాలిక పర్యావరణ, ఆర్థిక సుస్థిరతకు ఈ ప్రాజెక్ట్ భరోసా ఇస్తుంది. స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో భాగంగా సీబీజీ ఎ÷-లాంట్లు ఏర్పాటు చేస్తున్నాం. వ్యర్థాల నుంచి సంపద సృష్టించడమే కూటమి ప్రభుత్వ విధానం' అని మంత్రి పేర్కొన్నారు.

సైబర్ నేరాల అడ్డుకట్టకు 'ఏపీ సైబర్ గార్డ్'

వ్యవస్థకు సీఎం చంద్రబాబు శ్రీకారం

అమరావతి, మే 29: ఆంధ్రప్రదేశ్‌లో పెరుగుతున్న సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయడానికి రాష్ట్ర ప్రభుత్వం 'ఏపీ సైబర్ గార్డ్' పేరుతో ప్రత్యేక కార్యాచరణకు శ్రీకారం చుట్టింది. రాష్ట్ర ప్రజలను ఆన్‌లైన్ మోసాల నుంచి రక్షించడమే లక్ష్యంగా పోలీసు శాఖ చేపడుతున్న చర్యలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. సైబర్ నేరాలపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రజల్లో అవగాహన పెంపు, తక్షణ స్పందన వ్యవస్థలను బలోపేతం చేయాలని సీఎం ఆదేశించారు. సైబర్ మోసాలు రోజురోజుకీ కొత్త రూపాల్లో పెరుగుతున్న నేపథ్యంలో, వాటిని అరికట్టేందుకు 'ఏపీ సైబర్ గార్డ్'లో భాగంగా 6 పిల్లర్స్ రెస్పాన్స్ టీమ్స్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈ బృందాలు సాంకేతిక నిపుణులు, పోలీసు అధికారులు, డిజిటల్ ఫోరెన్సిక్ విభాగాలతో సమన్వయం చేసుకుంటూ పని చేస్తాయి. సోషల్ మీడియా మోసాలు, బ్యాంకింగ్ ఫ్రాడ్స్, ఫేక్ యాప్స్, ఫిషింగ్ లింకులు, డిజిటల్ అరెస్టులు వంటి నేరాలపై ప్రత్యేక నిఘా ఉంచనున్నారు. సైబర్ మోసాలపై ఫిర్యాదు అందిన వెంటనే స్పందించేలా ప్రత్యేక వార్ రూమ్‌ను ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఫిర్యాదు వచ్చిన మరుక్షణమే జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి, బాధితుల డబ్బులు నిలిపివేయడానికి వెంటనే బ్యాంకులతో సమన్వయం చేయాలని సూచించారు. డబ్బు ఇతర ఖాతాలకు మళ్లకముందే ఫ్రీజ్ చేసే చర్యలు తీసుకుంటే, బాధితులకు నష్టం తగ్గించవచ్చని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సైబర్ నేరాలకు పాల్పడితే తప్పించుకోలేమనే భయం నేరస్తుల్లో కలగాలి అని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సైబర్ నేరాలపై కఠిన నిఘా ఉండాలని, నిందితులను త్వరితగతిన గుర్తించి అరెస్ట్ చేయాలని ఆదేశించారు. ఇతర రాష్ట్రాలు, కేంద్ర సంస్థలతో సమన్వయం పెంచి అంతర్రాష్ట్ర సైబర్ నెట్‌వర్క్‌లపై కూడా దృష్టి సారించాలని సూచించారు.